స్థాపితము 1926 రిజిష్టర్ నెం. ఎ- 92

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం.ఏ

సంపుటి 16 సంచిక 119 * హైదరాబాద్ 7-5-1963 మంగళవారము * 4 పేజీలు 7 నయాపైసలు

మెలిరకం ఆటోమేటిక్ ఆయుధాల ఉత్పత్తి

న్యూఢిల్లీ, మే 6: సంఖ్యాబాహుళ్యంలోను నాణ్యతలోను ఎన్నదగినరీతిగా ఆటోమేటిక్ ఆయుధాల తయారీలో స్వయంసాధనకు ఆయుధ కర్మాగారాలు ముందంజ వేస్తున్నాయని నేడు లోకసభలో రక్షణ ఉత్పత్తి మంత్రి శ్రీ రఘురామయ్య ప్రకటించారు. పూర్తిగా భారతీయుల శక్తిసామర్థ్యాలతోనే యీ ఆటోమేటిక్ యంత్రాలు తయారవుతున్నాయనీ అవి అన్ని రకాల పరీక్షలకు నిలిచాయనీ కూడా ఆయన చెప్పారు. చైనావారు దురాక్రమణ సందర్భంగా వాడిన మేలిరకం ఆటోమేటిక్ ఆయుధాలను కూడా దృష్టిలో ఉంచుకొనే వీటి ఉత్పత్తి అత్యధిక ప్రాధాన్యమియబడి సాగుతున్నట్లు శ్రీ రఘురామయ్య వెల్లడించారు.

పెండ్లిండ్లకు సరికొత్త స్టాక్ వచ్చినది

టె-రె-లి-న్

షర్టులు మరియు బుష్ షర్టులు

దర్శించండి:

పాటిల్ డ్రెసెస్

సుల్తాన్ బజార్, హైద్రాబాద్ .... (ఫోన్: 41852)

భూటాతోశాన్స్, టాల్బాట్ల అత్యవసర చర్చలు

విద్య యువతరానికి ఒకలక్ష్యాన్ని ఒక మార్గాన్ని నిర్దేశించాలి

విద్యావిషయక సలహాబోర్డు సమావేశములో కేంద్ర విద్యామంత్రి శ్రీమాలి హితవు

వచ్మారి, మే 6

దేశముయొక్క ఉదాత్తమైన, విస్తృతమైన ప్రయోజనాలు సాధించడానికిగాను సంకుచిత స్వార్థప్రయోజనాలకు స్వస్తి చెప్పే విధముగా, విద్య యువకులకు ఒకలక్ష్యాన్ని ఒకగమ్యాన్ని చూపింప జేయాలని కేంద్ర విద్యామంత్రి డాక్టరు శ్రీమాలి నేడిక్కడ సేర్కొన్నారు.

విద్యాలోధనలో మన మొక అనిర్దిష్టమైన విధానాన్ని అనుసరించలేము అని ఆయన అన్నారు.

కేంద్ర విద్యాసలహాబోర్డు 13వ సమావేశానికి డాక్టరు శ్రీమాలి అధ్యక్షత వహిస్తూ పై విధముగా తెలిపారు.

చైనా దురాక్రమణను ప్రస్తానిస్తూ దేశరక్షణ శక్తిని పెంపొందించడంలో విద్య అవిరళకృషి చేయవలసి ఉందని ఆయన అన్నారు. జాతీయ అత్యవసర పరిస్థితి కాలములో ప్రజానీకము ప్రదర్శించిన సమధికోత్సాహమువల్ల, క్లిష్ట కాలములో యావత్ ప్రజాకోటి ఒకే ఒక వ్యక్తిగా నిల్వగలదని విషయము ఋజువైంది. మనజాతీయ సమైక్యతకు విఘ్నకలిగించేయత్నాలు విద్రోహశక్తులు ప్రయత్నిస్తున్నందున మనము సంతుష్టి చెందరాదు. అప్రమత్తతతో ఉండాలని డా॥ శ్రీమాలి అన్నారు.

చైనా ముప్పు కొంత కాలం ఉంటుంది

"విభిన్న రాజకీయ, సాంఘిక వ్యవస్థల సహజీవనం వల్ల కమ్యూనిస్టులైన చైనా నమ్మకము లేదు దున, మన జీవిత విధానానికి, మన రాజకీయ, సాంఘిక వ్యవస్థలకు కమ్యూనిస్టుచైనా ముప్పుకొంత కాలము ఉంటుంది. మన వ్యవస్థలకు, మన నిలువలకు, మన మరుగడకూ చైనాముప్పుసవాల్ గా తయారైంది. ప్రమాదాన్ని తక్కువ అంచనా వేసుకోవడము పెద్ద పొరపాటు" అని డా॥ శ్రీ మాలి హెచ్చరించారు.

రానున్న క్లిష్ట సంవత్సరాలలో విద్యాసంధానమైన పాత్రనునిర్వహించవలసి ఉంటుందని ఆయన అన్నారు.

విద్య మన జాతీయ సమైక్యతను పటిష్టము చేయాలి. మన సాంఘిక ప్రజాస్వామికానికి మూలస్థానాలైన ఆధ్యాత్మిక విలువలను విద్య అభివృద్ధి చేయాలి. వాటిపట్ల మనము తటస్థంగా ఉండలేము.

ప్రభుత్వము గైకొన్న చర్యలను ప్రస్తావిస్తూ, సెకండరీ, విశ్వవిద్యాలయ దశలలో జాతీయక్రమశిక్షణ పథకాన్ని అమలు పరుస్తున్నట్లు నేషనల్ కేడెట్ దళాలను విస్తృత పరుస్తున్నట్లు, పాఠశాలలో పనిచేస్తున్న పిల్లలు, విశ్వవిద్యాలయవిద్యార్థులందరినీ ఇందులోకి చేర్చుకు వస్తున్నట్లు ఆయన తెలిపారు.

పాఠశాల రక్షణాదళం పథకం

పాఠశాల రక్షణ దళము కార్యక్రమము ఒకటి సర్వులేట్ చేయబడిందనీ వచ్చే విద్యాసంవత్సరము నుంచి ఈ కార్యక్రమము అమలు పరచబడుతుందని ఆయన ఆశాభావము వ్యక్తపరిచారు.

ఎలిమెంటరీ దశలో విద్యాసంబంధ కార్యాలు విస్తృతము చేయడానికి తృతీయ ప్రణాళికలో కార్యక్రమము చేపట్టబడిందనీ, దురదృష్టము కొద్దీ అత్యవసర పరిస్థితి దృష్ట్యా ఈ కార్యక్రమానికి కొన్ని దశలలో విఘాతము కలిగిందనీ ఆయన అన్నారు.

విచారణలోవున్న ఖైదీలకు న్యాయ సలహాలు

రాష్ట్రవిముక్త ఖైదీల సహాయ సంస్థకు న్యాయ సహాయసంస్థ

మే 7 పాటు

హైదరాబాదు, మే 6

రాష్ట్రవిముక్త ఖైదీల సహాయ సంస్థకు దిగిన ఆడ్‌హాక్ కమిటీ సమావేశం సంస్థకార్యాలయంలో లెఫ్టినెంట్ కర్నల్ నాథ్ అధ్యక్షతన యిటీవల జరిగింది. సమావేశంలో పేదరికంలో మునిగితేలేవిముక్త ఖైదీలకు, విచారణలోఉన్న ఖైదీలకు తగు న్యాయసహాయం లభింపచేయుటకై యీక్రింది వారితో ఒక న్యాయసహాయ సంఘమేర్పాటు చేయబడినది.

దీనిలోని సభ్యులపేర్లుయిచ్చి,- శ్రీ యుతులు ఎన్. సి. ఎస్, ఆచార్య (సుప్రీంకోర్టు అడ్వకేటు) ఎం.ఎ. రహమాన్ (అడ్వకేటు) బి.పి. పర్సా అడ్వకేటు) ఎస్.యం. హుసేన్ (బారిస్టర్.)

చేతిసంచీలో పరుపు, తలగడా

న్యూఢిల్లీ, మే 6

జర్మనీలో ఆగ్స్‌బర్గు నగర పౌరుడొకడు ఒక కొత్తరకం పరుపు, తలగడా తయారు చేశాడు. ఇది దూర ప్రయాణాలు చేసేవారికి చాలా ఉపయోగకరంగా ఉంటాయి. కావలసినప్పుడు దానిని ఎక్కడ పడితే అక్కడ విశ్రాంతి తీసుకోడానికి వీలుంటుంది. లేనప్పుడు గాలి తీసివేసి చేతి సంచిలో పెట్టుకు వెళ్లవచ్చు.

కూర్చొని నిద్రపోవలసి వచ్చినప్పుడు పైన ఉండే సామాను బల్లకి తగిలించి ప్రయాణదతినివట్లయితే సుఖంగా నిద్రపోవచ్చు.

టోగో అధ్యక్షత

నికొలాస్ గ్రున్‌ట్స్‌కి ఎన్నిక

లోమే (టోగో), మే 6

నిన్న జరిగిన జనరల్ ఎన్నికల్లో టోగో అధ్యక్ష పదవికి నికొలాస్ గ్రున్‌ట్సుకి ఎన్నికైనారు.

టోగోలో సైనిక విప్లవానంతరం జనవరి నుండి నికొలాస్ తాత్కాలిక అధ్యక్షుడుగా ఉంటున్నాడు. మే 14న టోగో నూతన జాతీయ అసెంబ్లీ సమావేశ మవుతుంది.

శ్రీ ఎం. చంద్రశేఖర్ నాయుడు

తిరుపతి, మే 6

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సహకార సంఘాల శాశ్వత రిజిస్ట్రార్‌గా ప్రస్తుత రిజిస్ట్రార్ శ్రీ ఎం. చంద్రశేఖర్ నాయుడును నియమించారు- నిన్న ఇక్కడ ఉన్న శ్రీ నాయుడుకు యీ ఉత్తర్వులు అందజేయబడ్డాయి.

బొంబాయిలో ఆంగ్ల భాషా రక్షా యజ్ఞం

బొంబాయి, మే 6

ఇంగ్లీషు భాషకు వ్యతిరేకముగా స్వామీ రామేశ్వరానంద (ఎం. పి.) సాగించిన యజ్ఞానికి ప్రతియజ్ఞం ఒకటి నేడిక్కడ హఠయోగి శ్రీ ఎల్. ఎస్. రావు ఆంగ్లభాషా రక్షణ సమితి అధ్యక్షుడు) నిర్వహించారు. మహారాష్ట్ర పురజన సమితి యేర్పాటుచేసిన "మన మాతృభాషలు" ప్రదర్శన ద్వారా సమీపాన ఒకవటవృక్షచ్ఛాయన చేరి హఠయోగి సాధనం ప్రారంభించి చుట్టుచేరిన వారికి ప్రసాదం పంచిపెట్టారు. పోలీసులు వచ్చినమీపానగల ఓపల్ మైదాన్‌కు మారవలసిందిగా కోరే సరికాయన తన సాధన పూర్తయిందని చెప్పారు.

ఈసారి కాశ్మీర్ చర్చలు విఫలం కానీయకుండా ప్రయత్నమట

కరాచీ, మే 6

బ్రిటిష్ కామన్వెల్తు కార్యదర్శి డంకన్ శాన్సు, అమెరికా అసిస్టెంట్ స్టేట్ కార్యదర్శి ఫిలిప్ టాల్బాట్‌లు నేడు కాశ్మీరు సమస్యను గురించి పాకిస్తాను విదేశాంగ మంత్రి బడ్ఏ. భూటోతోనూ యీ సాయంత్రం ప్రత్యేక చర్చలు జరిపారు. ఫిలిప్ టాల్బాట్ 48 నిమిషాలు మంతనాలు సలిపిన తర్వాత డంకను శాన్సు భూటోతో గంటసేపు చర్చించాడు. ఇరువురు కూడా తమ చర్చల ఫలితాన్ని తెలుప నిరాకరించారు.

డంకన్‌శాన్స్ నేడే బొంబాయి నుండి లండన్‌కు బయలుదేరి వెళ్తూ కరాచీలో ఆగినప్పుడు యీ చర్చలు ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడ్డాయి.

బ్రిటిష్ హైకమీషనర్ యితర ఉన్నతాధికారులు కూడా డంకన్‌శాన్స్‌తో పాటు చర్చల్లో పాల్గొన్నారు. చర్చల అనంతరం నేటిరాత్రి శాన్స్‌ల డంకన్ పయనమై వెళ్ళాడు. ఫిలిప్ టాల్బాట్ రేపు వాషింగ్టన్‌కు బయలుదేరుతాడు.

క్రితంటి వారము కాశ్మీరును గురించి, ఇండియాకు అమెరికా ఆయుధాల సప్లయిగురించిన జరిగి చర్చల కన్న కొత్త విషయాలేమి యీనాటి చర్చలవల్ల సాధింపబడలేదని అభిజ్ఞులు భావిస్తున్నారు.

డంకన్‌శాన్స్ నేడు కరాచీరాగానే విలేఖరులు కాశ్మీరు వ్యవహారముపై ప్రశ్నలువేయగా ఏమీ చెప్పలేదు. తాను కేవలం ప్రయాణికుడనుమాత్రమేనని జవాబిచ్చాడు.

నిన్న రావల్పిండిలో కరాచీలోని బ్రిటిష్ హైకమీషనర్, అమెరికా రాయబారి గంటసేపు ప్రత్యేకముగా ప్రసిడెంటు అయూబ్‌ఖాన్‌ను కలిసి మాట్లాడి నేడు కరాచీ వచ్చారు.

ఫిలిప్ టాల్బాట్ కూడా ముందెట్టి సమాచారమూలేకుండానే ఢిల్లీనుండి శనివారంరాత్రే కరాచీ చేరాడు.

మరో పదిదినాల్లో ఢిల్లీలో ప్రారంభము కానున్న ఆరవదఫా కాశ్మీరు చర్చలు విఫలంకాకుండా ఉండేందుకే నేడీ అత్యవసర చర్చలు జరిగినట్లు అభిజ్ఞులు భావిస్తున్నారు.

కాజీపేటలో వాగెన్లుబోల్తా

9 నిండు వాగెన్లు పట్టాలు తప్పి రాకపోకలకు అడ్డంకి

కాజీపేట, మే 6

కాజీపేట జంక్షన్‌లోని స్టేషన్ యార్డునందే నేటిసాయంత్రము ఒక గూడ్సుబండికి చెందిన 9 నిండు వాగెనులు పట్టాలుతప్పాయి. ఇందువల్ల సరాసరి రాకపోకలకు దెబ్బతిన్నాయి. ఒక సెలవుల స్పెషల్ రైలు, జి. టి. ఎక్స్‌ప్రెస్. జనతా ఎక్స్‌ప్రెస్‌లు కాజీపేట- సికింద్రాబాదు - వాడి - రాయపూర్ రూటు మీదుగా నడిపిస్తున్నారు.

ఉపనాయకులుగా దాసప్పఘోషలఎన్నిక

పార్లమెంటరీ కాంగ్రెసుపార్టీ కార్యవర్గానికి శ్రీమతిటి.లక్ష్మీకాంతమ్మ,ఎన్.ఎం.లింగంలగెలుపు

న్యూఢిల్లీ, మే 6

ఒరిస్సా మాజీ ముఖ్యమంత్రి శ్రీహరేకృష్ణ మెహతాబ్‌ను 91 ఓట్ల తేడాతో ఓడించి పార్లమెంటరీ కాంగ్రెసుపార్టీకి ఒకఉపనాయకుడుగా ఎస్టిమేట్ల కమిటీ మాజీఅధ్యక్షుడు శ్రీ హెచ్.సి. దాసప్ప (68) నేడు గెలిచారు. శ్రీ ఎస్.ఎం. ఘోష్ 232 ఓట్ల తేడాతో ప్రత్యర్థి శ్రీ ఎన్.సి. కస్లీవాల్‌ను ఓడించి మరొక ఉపనాయక పదవికి ఎన్నికైనారు.

ఏడాదికొకసారి జరిగే కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ కార్యవర్గ ఎన్నికలు నేడిక్కడ జరిగాయి.

ముగ్గురు కార్యదర్శులుగా శ్రీరఘుసాధనిగ్, శ్రీవిభూతిమిశ్రా, శ్రీ టి.ఎస్. పట్టాభిరామన్ ఎన్నికైనారు; కోశాధిపతిగా శ్రీ రామేశ్వర తాంతియా ఎన్నికై శ్రీ కమల నయన బజాజ్‌ను 209ఓట్ల తేడాతో ఓడించారు.

పాత కార్యవర్గంలో సభ్యులుగా ఉండి తిరిగి పోటీచేసి గెలిచినవారు 14 గురున్నారు. వారిలో ప్రముఖులు భగవత్‌ఝా ఆజాద్, బక్షీ అబ్దుల్ రషీద్, భక్తదర్శన్, మహావీర్ త్యాగి, డా॥ రామ సుభాగ్‌సింగ్, గురుముఖ్ సింగ్ ముసాఫిర్, సత్యచరణశాస్త్రి. పోటీ చేసిఓడిన ప్రముఖుల్లో మాజీమైసూర్ ముఖ్యమంత్రి శ్రీ కె. హనుమంతయ్య, దివాన్ చమన్‌లాల్, రవీంద్రవర్మ, శ్రీమతి రేణుకారేఉన్నారు. కొత్తగా కార్యవర్గానికి ఎన్నికైనవారిలో ఎ.ఐ.సి.సి. మాజీ కార్యదర్శి సాధిఖీ, యు.పి. ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ అజిత్‌ప్రసాద్ జైన్, మాజీ కేంద్ర ఉపమంత్రి శ్రీ ఎస్.ఎన్. మిశ్రా.

కార్యవర్గంలో శ్రీమతి రేణుకారేణుకలుగా ఆంధ్రప్రదేశ్ నుండి శ్రీమతి లక్ష్మీకాంతమ్మ ఎన్నికయ్యారు.

ఉభయ సభల్లోని మొత్తం 548 మందిలో 422 మంది నేటి ఓటింగ్‌లో పాల్గొన్నారు. ప్రధాని శ్రీ నెహ్రూ ఆశ్రయకు ఓటు చేశారు.

కేంద్ర పార్లమెంటరీ కాంగ్రెసు పార్టీ కార్యవర్గానికి నేడు ఎన్నికైన వారి పేర్లు ఇవి:

భగవతీఝా ఆజాద్, బక్షీ అబ్దుల్ రషీద్, భక్తదర్శన్, పి.సి. బారువా, పి.ఆర్. చక్రవర్తి, ఎఫ్.పి. గేక్వాడ్, అజిత్‌ప్రసాద్ జైన్, టి.లక్ష్మీకాంతమ్మ, హరిశ్చంద్ర మాథూర్, గురుముఖ్ సింగ్ ముసాఫిర్, మహేశ్వరనాయక్, కె.సి. పంత్, ఎస్.సి. సామంత, డా॥ రామ సుభాగ్‌సింగ్, మహావీర్ త్యాగి, రాధేలాల్ వ్యాస్, సాధిఖీ, సురేంద్ర దేశాయి, ఎస్.ఎ. లింగం, శ్యామనందనమిశ్రా, దేవకీనందనారాయణ్, ఎస్.కె. పాటిల్, రామసహాయ, సత్యచరణశాస్త్రి.

ద్రవిడమున్నేట్ర కజగానికి శ్రీశాస్త్రి హెచ్చరిక

ప్రత్యక్షచర్యకు దిగేముందు ఒకటికి పదిసార్లు ఆలోచించుకోవాల్సిందిగా హితవు

న్యూఢిల్లీ, మే 6

అధికార భాషల బిల్లుకు వ్యతిరేకంగా ప్రత్యక్ష చర్యకు దిగదలిచే వాళ్ళవల్ల ఉంటే ఒకటికి పదిసార్లు ఆలోచించుకొని మరీ దిగవలసిందిగా రాజ్యసభలో అధికార భాషల బిల్లుపై చర్చలో జోక్యం కల్పించుకొని హోంమంత్రి శ్రీ లాల్ బహదుర్ శాస్త్రి హెచ్చరించారు.

దేశానికి ఇవి చాలా గడ్డురోజులు ఈ పరిస్థితుల్లో చట్టాల్లో ఘనమే జరిగితే లేదా ప్రభుత్వాధికారాన్ని కిక్కురుమనడమే సంభవిస్తే ఆ ఘాలెత్తిన పరిస్థితుల్లో ప్రభుత్వం మరి తన దృఢత్వాన్నిలుపుకోవటం దేశంకూడా ప్రభుత్వం ఎలాపనిచేయగలుగుతుంది?- అని శ్రీలాల్ బహాదర్ శాస్త్రిఅన్నారు. ప్రభుత్వం దృఢచర్యలు తీసుకోవలసి రాగల పరిస్థితి ఏమీరాదనే తానాశిస్తున్నానని కూడా ఆయన అన్నారు.

ద్రవిడమున్నేట్రకజగంవారుకూడ శ్రీఅన్నాదురై తాము ప్రత్యక్షచర్యకు దిగుతామని బెదిరించి ఉన్నారు. ఆవిషయం ప్రస్తావించి శ్రీ శాస్త్రి ప్రత్యక్ష చర్యకు దిగడం సమంజసమా, దానివల్ల ఎవరు లాభపడగలరు అని శ్రీ అన్నాదురైని ప్రశ్నించారు. శ్రీ అన్నాదురై పునరాలోచించుకొని రాజ్యాంగబద్ధంగా వ్యవహరిస్తారనే నమ్మకమున్నాయని శ్రీ అన్నాదురై బహుజనాభిప్రాయాన్ని తన కనుకూలముగా మార్చుకోజాలనప్పుడు ప్రభుత్వము, పార్లమెంటు తీసుకున్న నిర్ణయానికి బద్ధులై ఉండాలనీ శ్రీ లాల్ బహదుర్ శాస్త్రి అన్నారు.

అధికారభాషల బిల్లు సుస్థిరమైన నిర్ణయంగా ప్రతిపాదింపబడుతుందనీ 1965 తర్వాత కూడా ఇంగ్లీషు కొనసాగింపు హిందీయేతర ప్రజలను సంతృప్తిపరచడానికి ఉద్దేశింపబడుతుందనీ శ్రీశాస్త్రి వివరించారు.

ప్రస్తుత వలె ఆంగ్లాన్నే నిరవధికంగా సాగనిచ్చేట్లు రాజ్యాంగాన్ని సవరించాల్సిందిగా శ్రీమాన్ సి. రాజగోపాలాచారి కలిగిన సూచన వల్ల అనిశ్చితస్థితి పొడగింపబడి వాదవివాదాలు ద్వేషాలు పెచ్చు మీరిపోతాయని శ్రీ శాస్త్రి పేర్కొన్నారు. సన్నాళ్ళల్లో హిందీ అధికారభాషా స్థాయికి రాగలిగినానరే, హిందీ అధికారభాష అయినందుకే హిందీయేతర ప్రజల సున్నితభావాలు మెలాలతోనే కావాలి అని శ్రీశాస్త్రిస్పష్టపరిచారు.

నేడు రాజ్యసభ బిల్లులోని 9 క్లాజుల్ని మాత్రమే ఆమోదించింది. ఈ క్లాజులలో 30 సవరణలదాకా వచ్చాయి, అవన్నీ ఉపసంహరింపబడడమో వీగిపోవడమో జరిగింది, బిల్లును సెలెక్ట్ కమిటీకి నివేదించాలన్న శ్రీ వాజపేయీ సవరణ త్రోసిపుచ్చబడింది. పార్లమెంటు కార్యక్రమాలన్నింటిని హిందీతోపాటు ఆంగ్లంలో కూడా అధికారికంగా కోరుతూ శ్రీఎ.డి. మణి తెచ్చిన సవరణ ఆ విషయాన్ని ప్రభుత్వం శ్రద్ధగా ఆలోచిస్తున్నదని హోంమంత్రి చెప్పిన వివరణ ఉపసంహరించుకోబడింది.

కరీంగంజ్ సబ్‌డివిజన్‌లో కలరాకు 36 మంది మృతి

కరీంగంజ్ (అస్సాం), మే 6

గత రెండువారాలుగా కరీంగంజ్ సబ్‌డివిజన్ ఉత్తరభాగములదు వ్యాపించిన కలరావ్యాధికి 36 మంది చనిపోయినట్లు నేడిక్కడికి అందిన వార్తలవల్ల తెలిసింది.

బేగంపేట, న్యూబోయిగుడాలో కార్పొరేషన్ మందుల దుకాణాలు

హైద్రాబాద్‌లోని వివిధప్రాంతాల్లోకూడా ఏర్పాటు చేయబడగలవనికమిషనర్ హామీ

హైద్రాబాదు, మే 6

నగర కార్పొరేషన్ సికింద్రాబాదు డివిజనుకు చెందిన బేగంపేట, న్యూ బోయిగూడా ప్రాంతాల్లో రెండు సరసధరల మందుల దుకాణాలను ఏర్పాటుదేయడానికి నేడు కార్పొరేషన్ సమావేశంలో ఆమోదించబడింది. హైద్రాబాదు నగరములోని వివిధ ప్రాంతాల్లోకూడా కార్పొరేషన్ సరసధరల మందులదుకాణాలు ప్రారంభించగలదని కమిషనర్ హామీ యిచ్చారు.

డిప్యూటీమేయరు శ్రీ జయాచారి నేటి సమావేశానికి అధ్యక్షత వహించారు. వేసవి కాలంలో కార్పొరేషన్ సమావేశాలు ఉదయపూట జరుపాలని కూడా నిర్ణయింపబడింది. సమయ తర్వాత తెలుపబడగలదట.

ఆర్టీయి పన్నులో వాటాగా రావలిసిన 40 వేల రూపాయలు నీకి హైద్రాబాదు కంటోన్మెంటు అధికారులకు ఇవ్వడానికి కూడా నేడు కార్పొరేషన్ ఆమోదించింది. అరువేల మంది మున్సిపల్ కార్మికుల్లో 4812 మంది సభ్యత్వంగల ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ సహకార మజ్దూరు యూనియన్‌కు పరిగణనలోనికి తీసుకొని వ్యవహరిస్తారనే నమ్మకమున్నాయని శ్రీ అన్నాదురై బహుజనాభిప్రాయాన్ని తన కనుకూలముగా మార్చుకోజాలనప్పుడు ప్రభుత్వము, పార్లమెంటు తీసుకున్న నిర్ణయానికి బద్ధులై ఉండాలనీ శ్రీ లాల్ బహదుర్ శాస్త్రి అన్నారు.

అధికారభాషల బిల్లు సుస్థిరమైన నిర్ణయంగా ప్రతిపాదింపబడుతుందనీ 1965 తర్వాత కూడా ఇంగ్లీషు కొనసాగింపు హిందీయేతర ప్రజలను సంతృప్తిపరచడానికి ఉద్దేశింపబడుతుందనీ శ్రీశాస్త్రి వివరించారు.

ప్రస్తుత వలె ఆంగ్లాన్నే నిరవధికంగా సాగనిచ్చేట్లు రాజ్యాంగాన్ని సవరించాల్సిందిగా శ్రీమాన్ సి. రాజగోపాలాచారి కలిగిన సూచన వల్ల అనిశ్చితస్థితి పొడగింపబడి వాదవివాదాలు ద్వేషాలు పెచ్చు మీరిపోతాయని శ్రీ శాస్త్రి పేర్కొన్నారు. సన్నాళ్ళల్లో హిందీ అధికారభాషా స్థాయికి రాగలిగినానరే, హిందీ అధికారభాష అయినందుకే హిందీయేతర ప్రజల సున్నితభావాలు మెలాలతోనే కావాలి అని శ్రీశాస్త్రిస్పష్టపరిచారు.

నేడు రాజ్యసభ బిల్లులోని 9 క్లాజుల్ని మాత్రమే ఆమోదించింది. ఈ క్లాజులలో 30 సవరణలదాకా వచ్చాయి, అవన్నీ ఉపసంహరింపబడడమో వీగిపోవడమో జరిగింది, బిల్లును సెలెక్ట్ కమిటీకి నివేదించాలన్న శ్రీ వాజపేయీ సవరణ త్రోసిపుచ్చబడింది. పార్లమెంటు కార్యక్రమాలన్నింటిని హిందీతోపాటు ఆంగ్లంలో కూడా అధికారికంగా కోరుతూ శ్రీఎ.డి. మణి తెచ్చిన సవరణ ఆ విషయాన్ని ప్రభుత్వం శ్రద్ధగా ఆలోచిస్తున్నదని హోంమంత్రి చెప్పిన వివరణ ఉపసంహరించుకోబడింది.

ఉపాధ్యాయ వృత్తిని సాంకేతిక వృత్తిగా పరిగణించాలి

నగరంలో జరిగిన సదస్సులో విద్యావేత్తల ఉద్ఘాటన

హైద్రాబాదు, మే 6

బ్రిటన్, అమెరికా, భారతదేశములలో సెకండరీ విద్యా విధానముపై ఏప్రిల్ ఆఖరివారములో జమిస్థాన్ నగర ప్రభుత్వోన్నత పాఠశాలలో జరిగిన సదస్సులో ఇంజనీరింగు, వైద్య వృత్తులతో సమానముగా ఉపాధ్యాయ వృత్తిని పరిగణించి సెకండరీ పాఠశాలలను సమగ్రమైన బోధనా సామగ్రితో విషయనిపుణులతో అధునాతన పద్ధతిని పునర్వ్యవస్థీకరించినచో భారతదేశంలో విద్యారంగములో విప్లవం రాగలదని వివిధవిద్యావేత్తలు ఉద్ఘాటించారు. సదస్సుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ సి. వి. రామకృష్ణారావు అధ్యక్షత వహించారు.

బ్రిటిష్ దేశంలోని విద్యా విధానములో ఆధునికప్రయోగాలను గురించి యిటీవల ఆ దేశం పర్యటనచేసి వచ్చిన ఉస్మానియా విశ్వవిద్యాలయము కాలేజ్ ఆఫ్ ఎజ్యుకేషన్‌లో ఉపన్యాసకులు శ్రీ సి. యస్. సుబ్బారావు ఇంగ్లాండులో 5 విధముల సెకండరీ పాఠశాలలున్నాయనియు, అందులేబరుసాటి అమోదించిన "కాంప్రెహెన్సివ్ పాఠశాలలలో" తరగతి విభేదములు పాటింపబడక అన్ని రకముల పిల్లలకు ప్రవేశము ఇచ్చుటచే ఎక్కువ వ్యాప్తంలో ఉన్నాయని తెలిపారు

ఒకే మానసిక వికాస స్థాయిన దిన పిల్లలకు ప్రత్యేక తరగతులు బ్రిటన్‌లో ఉన్నవనియు, మానసిక శాస్త్రరీత్యా వాంఛనీయం కాదని శ్రీసుబ్బారావు అభిప్రాయపడినట్లు తెలిపారు. 15 పండ్ల వయసు వరకు నిర్బంధ విద్యా విధానము అమలులోనున్నదనియు, ప్రాథమిక దశనుండి విశ్వవిద్యాలయ దశవరకు మాతృభాష ద్వారా బోధనకు అత్యంత ప్రాముఖ్యమివ్వబడినదనియు పిల్లులలో అన్ని దశలలో వెల్లు భాష ద్వారా బోధనను పోదాహరించారు.

పూర్వపు భారత ప్రభుత్వమునకు విద్యా సలహాదారుగనున్న శ్రీ సర్ జాన్ సార్జంట్‌ను శ్రీ సుబ్బారావు కలిసి దేశీయ విద్యావిధానాన్నిగురించి చర్చించగా, శ్రీ సార్జంట్ ప్రాథమిక విద్య భారతదేశానికత్తమోత్తమ విధానమయినను, విజయవంతము కాకపోవుటకు సంపూర్ణ బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలదే అని వ్యాఖ్యానించినట్లు చెప్పారు. బ్రిటన్‌లో మధ్యాహ్న భోజన పథకం ప్రశంసనీయమని శ్రీ సుబ్బారావు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ యిచ్చుటయే కాక, ఆర్థిక స్థోమత గల తల్లిదండ్రులు నుండి ఒక షిల్లింగ్ చొప్పున వసూలు చేయబడునని వివరించారు.

(చివరపేజీ చూడుడు)

బరౌనీ కార్మికుల సమ్మె విరమణ

పాట్నా, మే 6

బరౌనీ సుంకెశుద్ధి కర్మాగారానికి చెందిన కంట్రాక్టర్ల క్రింది కార్మికులు 10 వేలమంది 21 దినాలుగా సాగిస్తున్న సమ్మె నేడు తీవ్రతరగా విరమించబడింది. ఈ ఉదయం కార్మికులు పనుల్లోకి వచ్చారు.

కమ్యూనిస్టు అధీనంలోఉన్న కార్మిక యూనియన్ యీ సమ్మెను ప్రోత్సహించింది. బిహార్ ప్రభుత్వం సమ్మెఅక్రమమని ప్రకటించింది. గత శనివారమునాడు బిహార్ కార్మికమంత్రి శ్రీ దరోగా ప్రసాద్ రాయ్ ఇచ్చినహామీపై కార్మికులుసమ్మె మానివేశారు.

బగంపేట, న్యూబోయిగుడాలో కార్పొరేషన్ మందుల దుకాణాలు

హైద్రాబాద్‌లోని వివిధప్రాంతాల్లోకూడా ఏర్పాటు చేయబడగలవనికమిషనర్ హామీ

హైద్రాబాదు, మే 6

నగర కార్పొరేషన్ సికింద్రాబాదు డివిజనుకు చెందిన బేగంపేట, న్యూ బోయిగూడా ప్రాంతాల్లో రెండు సరసధరల మందుల దుకాణాలను ఏర్పాటుదేయడానికి నేడు కార్పొరేషన్ సమావేశంలో ఆమోదించబడింది. హైద్రాబాదు నగరములోని వివిధ ప్రాంతాల్లోకూడా కార్పొరేషన్ సరసధరల మందులదుకాణాలు ప్రారంభించగలదని కమిషనర్ హామీ యిచ్చారు.

డిప్యూటీమేయరు శ్రీ జయాచారి నేటి సమావేశానికి అధ్యక్షత వహించారు. వేసవి కాలంలో కార్పొరేషన్ సమావేశాలు ఉదయపూట జరుపాలని కూడా నిర్ణయింపబడింది. సమయ తర్వాత తెలుపబడగలదట.

ఆర్టీయి పన్నులో వాటాగా రావలిసిన 40 వేల రూపాయలు నీకి హైద్రాబాదు కంటోన్మెంటు అధికారులకు ఇవ్వడానికి కూడా నేడు కార్పొరేషన్ ఆమోదించింది. అరువేల మంది మున్సిపల్ కార్మికుల్లో 4812 మంది సభ్యత్వంగల ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ సహకార మజ్దూరు యూనియన్‌కు పరిగణనలోనికి తీసుకొని వ్యవహరిస్తారనే నమ్మకమున్నాయని శ్రీ అన్నాదురై బహుజనాభిప్రాయాన్ని తన కనుకూలముగా మార్చుకోజాలనప్పుడు ప్రభుత్వము, పార్లమెంటు తీసుకున్న నిర్ణయానికి బద్ధులై ఉండాలనీ శ్రీ లాల్ బహదుర్ శాస్త్రి అన్నారు.

అధికారభాషల బిల్లు సుస్థిరమైన నిర్ణయంగా ప్రతిపాదింపబడుతుందనీ 1965 తర్వాత కూడా ఇంగ్లీషు కొనసాగింపు హిందీయేతర ప్రజలను సంతృప్తిపరచడానికి ఉద్దేశింపబడుతుందనీ శ్రీశాస్త్రి వివరించారు.

ప్రస్తుత వలె ఆంగ్లాన్నే నిరవధికంగా సాగనిచ్చేట్లు రాజ్యాంగాన్ని సవరించాల్సిందిగా శ్రీమాన్ సి. రాజగోపాలాచారి కలిగిన సూచన వల్ల అనిశ్చితస్థితి పొడగింపబడి వాదవివాదాలు ద్వేషాలు పెచ్చు మీరిపోతాయని శ్రీ శాస్త్రి పేర్కొన్నారు. సన్నాళ్ళల్లో హిందీ అధికారభాషా స్థాయికి రాగలిగినానరే, హిందీ అధికారభాష అయినందుకే హిందీయేతర ప్రజల సున్నితభావాలు మెలాలతోనే కావాలి అని శ్రీశాస్త్రిస్పష్టపరిచారు.

నేడు రాజ్యసభ బిల్లులోని 9 క్లాజుల్ని మాత్రమే ఆమోదించింది. ఈ క్లాజులలో 30 సవరణలదాకా వచ్చాయి, అవన్నీ ఉపసంహరింపబడడమో వీగిపోవడమో జరిగింది, బిల్లును సెలెక్ట్ కమిటీకి నివేదించాలన్న శ్రీ వాజపేయీ సవరణ త్రోసిపుచ్చబడింది. పార్లమెంటు కార్యక్రమాలన్నింటిని హిందీతోపాటు ఆంగ్లంలో కూడా అధికారికంగా కోరుతూ శ్రీఎ.డి. మణి తెచ్చిన సవరణ ఆ విషయాన్ని ప్రభుత్వం శ్రద్ధగా ఆలోచిస్తున్నదని హోంమంత్రి చెప్పిన వివరణ ఉపసంహరించుకోబడింది.

నగరంలో 20 మైళ్ల రూటులో కాంగ్రెసు అధ్యక్షుని ఊరేగింపు

మే 10న స్వాగత సన్నాహాల వివరాలు

హైద్రాబాద్, మే 6

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ డి. సంజీవయ్య మే10న ఇక్కడికిరానున్న సందర్భంగా స్వాగత సన్నాహాల వివరాలు నేడు స్వాగతసం

కాశ్మీర్ సమస్యపై క్రొత్త ప్రతిపాదనలు

ప్రసిడెంట్ అయూబ్ ఖాన్‌తో బ్రిటిష్, యు.ఎస్. రాయబారుల సంప్రదింపులు

కరాచి, మే 6

ఇండియా-పాకిస్తాన్ దేశాల మధ్య గత పదిహేనుసంవత్సరాలుగా నలుగుతున్న కాశ్మీర్ వివాదంపై క్రొత్త సలహాలమీద ప్రసిడెంట్ అయూబ్ ఖాన్‌తో పాకిస్తాన్‌లోని బ్రిటిష్ అమెరికా దౌత్య ప్రతినిధులు చర్చల జరిపారు.

వీరి సమావేశము రావల్పిండిలో జరిగింది. ఈ క్రొత్త సలహాలు ఏమిటో వాని వివరాలు తెలియరాలేదు.

మట్టి లేకుండా కూరగాయల పంట

మాస్కో, మే 6

ఎడ్వర్డు ఎబెత్ అధిపత్యానగల లట్వియన్ వ్యవసాయ పరిశోధనా సంస్థ శాస్త్రజ్ఞులు మట్టిలేకుండా పువ్వులు, కూరగాయలు, తడికర మొక్కలను పెంచడానికై కొన్నరకాల బిళ్ళలూ, పొడర్‌లూ తయారు చేశారు. ఈబిళ్ళలలోనూ, పొడర్లలోనూ మొక్కలు పెరగడానికీ, కాపుకాయడానికీ అవసరమైన 11 రసాయనిక మూల పదార్థాలు ఉంటాయి.

సోవియట్ లట్వియాలో గాజు ఇళ్లు నిర్మించి వాటిలో మట్టిలేకుండా కూరగాయలను పండించడానికి బిళ్లలనూ పొడర్లనూ ఎక్కువగాఉపయోగించడానికి జరుగుతూంది, ఉదాహరణకు రీగాలోని మరూస్ వ్యవసాయ క్షేత్రములో గాజు ఉష్ణగృహాలలో యీ పద్ధతి ననుసరించి టమాటాలు, దోసకాయలు పండించబడుతున్నాయి. ఈ విధంగా పండించబడిన టమాటాలు మామూలుగా భూమిమీద పండించబడిన వంటకంటె దాదాపు ఒకటిన్నర రెట్లు ఎక్కువగావుంది. దోస, బఠాణీ, ముల్లంగి వంటలు కూడా ఎక్కువ అయ్యాయి.

ఈ బిళ్ళలకూ, పొడర్లకూ గిరాకీ బాగా ఎక్కువైంది. కాబట్టిసిగూల్డా నగరంలో వీటినిఉత్పత్తి చేయడానికై స్థానిక ఫ్యాక్టరీలో ఒక ప్రత్యేకశాఖ నెలకొల్పబడింది.

ఈ బిళ్ళలూ, పొడర్లూ రుమేనియా బల్గేరియా దేశాలకు ఎగుమతిచేయబడుతున్నాయి కూడాను.



నేటి రాత్రి

జనతా ప్రొడక్షన్స్:

పరివర్తన

(తెలుగు)

రాజేశ్వర్ - సికింద్రాబాద్

ఆటలు: 6-30, 9-30.



ప్యాలెస్ - హైదరాబాద్

ఆటలు: 3-30, 6-30, 9-30.

నిర్మాత: ఎస్. ఎస్. వాసన్

దర్శకత్వం: కిషోర్ సాహు

సంభాషణలు:

పండిట్ ముకరమ్‌శర్మ

పాటలు: షకీల్ సంగీతం: రవి

మరియు ఔరంగాబాద్, జాల్నా, లాతూర్, గుల్బర్గా, నిజామాబాద్, వరంగల్, నాందేడ్. BAHAR)

శోభకృత్ సం॥ వైశాఖ శు॥ చతుర్దశి
రా 8-32 చిత్త ఉ 11-47
సా వ 6-4 మైు: 7-52 వరకు
(శాలివాహన శకము 17-2-1885)
7-5-1963 మంగళవారము

"కావున గుణములు ప్రకృతివ యేవిధమునఁ జూచినను మహేశ్వరుని గుణిత్వావేము సారయ దసద్భావము సద్భావ మగునై భరిత వివేకా."

—భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

7 మే 1963

మంగళ వారము

ప్రణాళికా ప్రచారము

—(o)—

మూడవ పంచవర్ష ప్రణాళిక లో మొదటి సంవత్సరము గడచిపోయి రెండవ సంవత్సరము ప్రారంభమైనది.

అనగా సుమారు పన్నెండు సంవత్సరాలు మన దేశములో ప్రణాళికా బద్ధమైన ప్రగతి జరిగినది. ప్రణాళికా విజయానికి ప్రజల సహకారము అత్యంత ఆవశ్యకము. మనదేశములోనిప్రజలలో అత్యధిక సంఖ్యాకులు పల్లెటూరులలో నివసించుచు వ్యాయను, చదువను నేర్చినవారు కారను సంగతి అందరకు తెలిసిన సత్యము. అందుచేత ప్రణాళికా కార్యక్రమాలు చక్కగా నెరవేరవలెనన్నచో, అందుకు పూర్తిగా ప్రజల తోడ్పాటు లభించవలెనన్నచో ప్రణాళిక ఆశయాలు, కార్యక్రమాలు ప్రజలకు చక్కగా తెలియజెప్పవలసియుండును. ఈ మార్గమున గడచిన పన్నెండు సంవత్సరాలలో యేమి కృషి జరిగినదో, అది యెంతవరకు సఫలమైనదో సమగ్రముగా పరిశీలించవలసిన సమయముఆసన్నమైనది. కేంద్ర ప్రభుత్వ సమాచార, ప్రసార శాఖ యీ సత్యమును గుర్తించుట ముదావహము. సమాచార, ప్రసారశాఖ మంత్రివర్యులైన శ్రీ బెజవాడ గోపాలరెడ్డి గారిని ఈ సత్యమును గుర్తించి తగుచర్యలు తీసికొనుచున్నందులకు మేము అభినందించుచున్నాము.

ప్రణాళికా ప్రచార మంత్రయును యించుమించుగా సమాచార, ప్రసారశాఖ ఆధ్వర్యమున జరుగుచున్నది. ఇందుకొరకు కేంద్రములోను, రాష్ట్రస్థాయిలోను వివిధ కార్యాలయాలు గలవు. ఈ కార్యాలయాలలో ఉన్నతోద్యోగులతో పాటు ఎన్ని తరగతుల సిబ్బంది పని చేయుచుండుట అందరకు తెలిసిన సంగతియే. ఈ ఉద్యోగుల మీద, యీ సిబ్బంది మీద యీ కార్యాలయాల మీద ప్రతి నెలకు కొన్ని లక్షలరూపాయల ఖర్చు జరుగుచున్నది. ఈ ఖర్చు సద్వినియోగము కావలసిన అవశ్యకత గలదు. ఈ ఖర్చు యెంతవరకు సద్వినియోగమైనదో పరిశీలించి, యికముందు యీ వ్యవస్థలో చేయవలసిన మార్పులను సూచించవలసి యుండును. ప్రణాళికా ప్రచారము కొరకు పనిచేయుచున్న శాఖలలో ఫీల్డ్ పబ్లిసిటీ, ఆల్ ఇండియా రేడియో, ప్రెస్ ఇన్‌ఫర్‌మేషన్ బ్యూరో, ఫిల్మ్స్ విభాగము, గేయ నాటక విభాగము మొదలైనవి ముఖ్యమైనవి. ఈశాఖలన్నింటికి ప్రజలతో సన్నిహితముగానుండవలసిన ఆవశ్యకతగలదు. గడచిన పన్నెండు సంవత్సరాలలో యీ శాఖలు తమ విధ్యుక్తధర్మమును యెంతవరకు నిర్వహించినవో పరిశీలించి, యికముందు వీని నిర్వహణలో ఏ యే మార్పులు చేయవలసి యుండునో ఆలోచించ వలసిన తరుణమువచ్చినది.

ఈ ఆవశ్యకతను గుర్తించి కేంద్ర ప్రభుత్వ సమాచారశాఖ అనధికార సభ్యులతో గూడిన ఒక పరిశీలక సంఘమును పార్లమెంట్ సభ్యులైన శ్రీ అమర్‌నాథ్ విద్యాలంకార్ అధ్యక్షతన నియమించినది. ఈ సంఘము దేశములోని వివిధ ప్రాంతాలకు ప్రాతినిధ్యము వహించుసభ్యులున్నారు. కేంద్ర ప్రభుత్వ సమాచార, ప్రసార శాఖల పరిశోధనా విభాగానికి డిప్యూటీ డైరెక్టరుగానున్నఅధికారి యీ సంఘానికి కార్యదర్శి. సుమారొక ఆరునెలలలో తన పనిని యీ సంఘము ముగించవలెనని ఆదేశించబడినది. ఈ సంఘము తన పనిని ప్రారంభించినట్లు మాకు తెలిసినది. ఈ సంఘము నివేదిక కొరకు మేము యెదురు చూచుచున్నాము. ప్రణాళికా ప్రచారము కొరకు యిప్పటివరకు జరిగిన కృషిని సమీక్షించి, యికముందు దీని సమర్థతను అభివృద్ధి చేయుటకు కావలసిన విధానాలను, కార్యక్రమాలను సూచించి కేంద్ర, రాష్ట్రప్రభుత్వ వివిధ ప్రచార విభాగాలమధ్య సహకారమును, సమన్వయమును పెంపొందించుటకు కావలసిన చర్యలను నిరూపించి ప్రభుత్వము సిద్ధముచేయు ప్రచార సామగ్రిని పంచాయతీ రాజ్ సహకారసమాజ్, సమాజాభివృద్ధి మొదలగు ఉద్యమాల కొరకు వినియోగించుకొనుటకు కావలసిన పద్ధతులను వివరించుటతో పాటు, ప్రస్తుత ప్రచార విధానాలలో ఏ యే మార్పులు చేయవలసి యుండునో తెలియజెప్పవలసినబాధ్యత యీసంఘానికి అప్పగించబడియున్నది. ఇవి మిక్కిలి గురుతరమైన బాధ్యత. ఈ బాధ్యతను యీ సంఘము సక్కగా నిర్వహించగలదని విశ్వసించుచున్నాము. ఇటువంటి పరిశీలన ఆవశ్యకతను గుర్తించి, యీ సంఘమును నియమించి సకాలములో సరియైన చర్య తీసికొనిన సమాచార, ప్రసార శాఖల మంత్రివర్యులైన శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారి దూరదృష్టి, పరిపాలనాదక్షత ప్రశంసనీయమైనవి.

అకోలాలో 38 మంది పర్తకుల అరెస్టు

అకోలా, మే 6

పంచదార కిరసనాయిలు నిల్వలు నెయ్యిలాంటి అత్యవసర వస్తువుల ధరల పట్టికల దుకాణదారులు ప్రదర్శించనందుకు మొత్తము 38 మంది స్థానిక వ్యాపారస్తుల భారత రక్షణ నిబంధనల క్రింద పోలీసులు అరెస్టు చేశారు.

వీరంతా తర్వాత బెయిలుపై విడుదల చేయబడినారు.

నిజామాబాదులో మేదినోత్సవం

నిజామాబాద్, మే 6

స్థానిక బీడీ కార్మిక సంఘ ఆధ్వర్యాన యీనెల 1న మే దినోత్సవము ఇక్కడ జరిగింది. ఈ సందర్భములో కార్మిక సంఘ కార్యాలయమును ఒక ఔరేగింపు నిర్వహించబడినది. అనంతరము కలెక్టరు కార్యాలయ ఆవరణలో జరిగిన బహిరంగసభలో యూనియన్ కార్యదర్శి శ్రీ ఎ. సీతారాం ఉత్సవ ప్రాముఖ్యాన్ని వివరిస్తూ ప్రసంగించారు. మే దినోత్సవ సందర్భములో నగరములోని బీడీ పరిశ్రమల అధికారులు తమ సంస్థలకు సెలవు ప్రకటించారు.

భూమి, చంద్రమండలంలోని అగ్నిపర్వతాలు

అనేక పర్వతాలు, విశాలమైదానాలు, బిలాలతోకూడిన చంద్రమండలోపరితలం అగ్నిపర్వతాల కారణంగా యేర్పడినదనీ, అక్కడ కనబడే లావా మొదలైన పదార్థాలే యిందుకు నిదర్శనమనీ చంద్రమండల విజ్ఞాన శాస్త్రజ్ఞులు అభిప్రాయపడుతున్నారు. ఇది సరైన అభిప్రాయమా కాదా అన్న విషయాన్ని తేల్చుకొనే దుకు చంద్రమండలములోని అగ్నిపర్వతాల స్వభావాన్నీ, భూమండలం మీది అగ్నిపర్వతాల స్వభావాన్ని పోల్చిచూడవలసి వుంటుంది. అంతేగాక భూమి మీది నుండీ, చంద్రమండలం మీది నుండీ సూర్యకిరణాలు యేవిధంగా వక్రీకరణను పొందుతాయి అనే విషయాన్ని గురించి కూడా తెలుసుకోవలసి వుంటుంది.

మానసశోధనాదళం సుడుతున్న కేంచక్కా అగ్నిపర్వత ప్రాంతాలకు వెళ్ళింది. అగ్నిపర్వత శిఖరాలను యెక్కాము. అక్కడ మేము అనేక ఆసక్తిదాయకమైన పరిశోధనలను జరిపాము. లావా, బూడిదమొదలైన అగ్నిపర్వత పదార్థాలను సేకరించాం. లెనిన్‌గ్రాడ్ విశ్వవిద్యాలయపుఖగోళ శాస్త్ర పరిశోధనాలయంలో యీ పదార్థాల గురించి పరిశోధనలు జరుగుతాయి.

సేకరించబడిన పదార్థాల ప్రాసెసింగుకు ఒకసంవత్సరకాలం పట్టవచ్చును. దీనిని బట్టి అనేక కొత్త విషయాలు కూడా తెలియవచ్చు. ఇప్పటికే కొంత ఆసక్తికరమైన సమాచారం వెల్లడవుతున్నది. చంద్రమండలంలోపరితలమంతా మెత్తని పొడితో నిండివున్నదని అమెరికన్ విజ్ఞానశాస్త్రవేత్త గోల్డు అంటున్నాడు. కాని యిది సరికాదని మా పరిశోధనలవల్ల తేలుతున్నది.

చంద్రమండలపరితలం మీది నుండి సూర్యకిరణాలు వక్రీకరింపబడే పద్ధతిని గమనించినట్లయితే చంద్రమండలపైభాగము గట్టిగా వున్నదే గాని మెత్తగాలేదని వ్యక్తమవుతుంది.

కేంచక్కా అగ్నిపర్వతాల దిగువ పరిశీలించగా నల్లలావాల యేర్పడిన రాళ్లు అగుపడ్డాయి. వీటి స్వరూపము సముద్రాలోని నాచు స్వరూపములో వున్నది. చంద్రమండలం మీద కూడా మనకు యిలాంటివే అగుపడుతూ వుంటాయి.

జయంతీ షిప్పింగ్ కంపెనీలో చేరడానికి జనరల్ కౌల్‌కు ప్రభుత్వ అనుమతి

న్యూఢిల్లీ, మే 6

జయంతి షిప్పింగ్ కంపెనీ చైర్‌మెన్‌కు సీనియర్ సలహాదారుగా టోకియోలో పనిచేయడానికిగాను మాజీ "నేఫా" కమాండర్ లెఫ్టినెంట్ జనరల్ కౌల్‌కు ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని రక్షణమంత్రి వై.బి.చ్యవన్ నేడు లోకసభలో చెప్పారు.

శ్రీ డి. డి. మంత్రి, మహావీర్ త్యాగి ఇతరులు కుర్చిన ప్రశ్నలకు సమాధానమిస్తూ, తనకు అందిన సమాచారంబట్టి, జనరల్ కౌల్‌కు ఆదాయపు పన్ను లేకుండా ఏటా 20 నెలజీతాలర్లు గౌరవభృతి లభించనున్నట్లు తెలుస్తున్నదని అన్నారు.

జనరల్ కౌల్‌కు ఉద్యోగం ఇచ్చే విషయమై, లేదా ఆయన జీతం విషయమై ఆ కంపెనీకి ప్రభుత్వం సిఫారసుచేసిన ప్రసక్తి లేదని ఆయన అన్నారు.

సైన్యం నుండి పదవి విరమించుకొన్న ఆరు నెలలలోగా జనరల్ కౌల్‌కు ఉద్యోగం లభించి దన్న విషయాన్ని శ్రీ డి. డి. మంత్రి తేలదీశారు.

ఆ షిప్పింగ్ కంపెనీలో చేరడానికి జనరల్ కౌల్‌కు అనుమతిలభించి, దాన్ని "నేఫా" లో ఎదుర్కొంన్న పరాజయాలకు సంబంధించి ఆయనపై ఇంకా విచారణ జరుగుతున్న సందర్భములో ఇండియా విడచివెళ్లడానికి ఆయనకు అనుమతి ఎందుకు ఇచ్చారని శ్రీ డి. డి. మంత్రి రక్షణ మంత్రిని అడిగారు.

జయంతి షిప్పింగ్ కంపెనీలో ఉద్యోగం చేయడానికి జనరల్ కౌల్‌కు అనుమతి ఇవ్వబడిందన్న విషయాన్ని శ్రీ చ్యవన్ ధృవపరుస్తూ, పదవీ విరమణ అనంతరం వాణిజ్య సంస్థలు మొదలగు వాటిలో ఉద్యోగం చేపట్టడానికి సాధారణంగా అధికారులకు అనుమతి ఇవ్వబడుతుందని అన్నారు. అయితే తాము సర్వీస్‌చేసే కాలంలో అట్టి సంస్థలతో ఎట్టి లావాదేవీలు వారికి ఉండకూడదని ఆయనఅన్నారు.

అధికారులపై వ్యక్తిగతముగా దర్యాప్తు ఏమీ జరగడం లేనందున జనరల్ కౌల్‌కు స్వదేశంవదిలే అనుమతి ఇవ్వాలావద్దా అన్న సమస్య ఉత్పన్నం కాదని ఆయన అన్నారు. నేఫా పరాజయాలపై జరుగుతున్న విచారణ సైనిక వ్యవహారాలకు సంబంధించినది. ఈ విచారణకు సంబంధించి అవసరమైనప్పుడు జనరల్ కౌల్ లభ్యమౌతాడని ఆలోచించడంలో అర్థంలేదని శ్రీ చ్యవన్ అన్నారు.

రాష్ట్ర జనసంఘ ఆరవ వార్షిక సమావేశం

మూడు అనధికార తీర్మానాల ఆమోదం

మచిలీపట్నం, మే 6-

ఆంధ్రప్రదేశ్ జనసంఘ ఆరవ వార్షిక సమావేశంలో ఆమోదించబడిన మూడు అనధికార తీర్మానాలలో ఒక దానియందు ప్రభుత్వము ప్రాథమిక విద్యా పాఠశాలలకయి ఎక్కువమంది ఉపాధ్యాయులనిక్రూట్ చేయాలని కోరబడింది.

రెండవ తీర్మానంలో మచిలీపట్టణం రేవును అభివృద్ధి పరచాలని మూడవ దానిలో పంచదార కంట్రోల్ విధానంలో అవినీతికి తావులేకుండా సవరించాలని కోరబడింది.

జాతీయ విద్యా విధానాన్ని రూపొందించడానికి స్థాయీ సంఘం ఆమోదం

పచ్‌మఢి, మే 6

సమర్థవంతమైన జాతీయ విద్యా విధానాన్ని రూపొందించాలన్నసూపూర్ణానంద్ కమిటీ సిఫారసులను కేంద్ర విద్యా సలహాబోర్డు స్థాయీ సంఘం నిన్న ఆమోదించినది.

రాష్ట్రాలతో సంప్రదించిన తర్వాత ఒకమారు నిర్ణయాలు కైకొనబడితే, అవి అఖిల భారత విధానాలు అవుతాయనీ అన్నిరాష్ట్రాలను వాటిని అనుసరిస్తాయని ఈ సంఘం పేర్కొన్నది.

అట్టి నిర్ణయాన్ని రాష్ట్రాలు తప్పకుండా అనుసరించాలని సంపూర్ణానంద్ కమిటీ సిఫారసు చేసింది.

సమర్థవంతమైన జాతీయ విద్యా విధానాన్ని అమలుచేయడానికి అవసరమైన రాజ్యాంగ సూర్పులు చేయవలసిన సంపూర్ణానంద్ కమిటీ అభిప్రాయాన్ని స్థాయీసంఘం వ్యతిరేకించింది.

రాజ్యాంగ సంబంధమైన మార్పులు చేయవలసిన అవసరమేమీ ఉండదని కమిటీ అభిప్రాయపడింది.

మేయర్ పదవికి హరిజన అభ్యర్థి పేరు

ఈసారి సూచించవలసిందని కార్పొరేషను కాంగ్రెస్ పార్టీకి శ్రీ జె. హెచ్. కృష్ణమూర్తి విజ్ఞప్తి

హైదరాబాద్, మే 6

హైదరాబాద్ మేయర్ పదవికి యీసారి అర్హుడైన హరిజనుడు ఎన్నికయ్యేటట్లు చూడవలసిఉందని నగర మున్సిపల్ కార్పొరేషన్‌లో మెజారిటీ పార్టీగా పేర్కొనబడుతున్న కాంగ్రెసు పార్టీ సభ్యులకు భారతీయ దళిత జాతుల సంఘ (తెలంగాణా) అధ్యక్షులు శ్రీ జె. హెచ్. కృష్ణమూర్తి విజ్ఞప్తి చేశారు.

సారవాక్‌లో చైనా కమ్యూనిస్టులు

కామన్సు సభలో వెల్లడి

లండన్, మే 6

సారవాకులో చాలా కొద్దిమంది చైనా కమ్యూనిస్టులున్నారు. ఆయుధాలను ఉపయోగించడములో తమ యువకులకు రహస్య శిక్షణ వారు ఇటీవల ప్రారంభించినారు. పలసలశాఖలో మంత్రి శ్రీ వైగల్ ఫిషర్ కామన్సు సభలో ఏప్రిల్ 31 న ఈ సంగతి చెప్పారు.

సారవాకు జనాభాలో నూటికి 31మంది చైనీయులు వారిలో చాలా కొద్దిమంది మాత్రమే ఈ విధ్వంసక కార్యక్రమ శిక్షణ ప్రారంభించినారని కూడా వివరించినారు మంత్రి.

కర్నూలు పురపాలక సంఘాధ్యక్షునికి సన్మానం

(మా. వి.)

కర్నూలు, మే 6

కర్నూలు పురపాలక సంఘ అధ్యక్షుడుగా శ్రీ పాలాది రామయ్య ఏకగ్రీవ ఎన్నిక సందర్భములో స్థానిక శారదా సంగీత పాఠశాల సభ్యులు సన్మానము చేశారు. శ్రీ జైపురం రామయ్య స్వాగతము తెల్పారు. శ్రీ కె. సుబ్బారావు చిత్రకళా అష్టావధాన శతావధానములు జరిపినారు. అధ్యక్షుడు శ్రీ పాలాది రామయ్య సముచితరీతిన సమాధానము తెల్పారు.

రెండు కర్మాగారాల స్థాపనకు జపాన్ సహాయం

ఇండియా-జపాన్ స్నేహ చరిత్రలో క్రొత్త అధ్యాయం ప్రారంభం కాగలదని జపాన్ రాయబారి ప్రకటన

న్యూఢిల్లీ, మే 6

దాదాపు 80మిలియన్ డాలర్ల వ్యయంతో కూడుకున్న రెండు పబ్లిక్ విభాగపు ప్రాజెక్టుల స్థాపనకు తోడ్పడ జపాన్ నిర్ణయించినదని ఈ విధముగా జపాన్-ఇండియా స్నేహంలో క్రొత్త అధ్యాయం ప్రారంభం కాగలదని భారతదేశంలోని జపాన్ రాయబారి డా॥ కోటారోమట్సూజైరా ఇక్కడ తెలిపారు.

ఇండియా-జపాన్ మిత్రత్వ సంఘ సమావేశంలో ప్రసంగిస్తూ జపాన్ రాయబారి భారత సహాయక దేశాల మండలి సభ్యరాజ్యంగా జపాన్ యు.పి.లోని గోరఖ్‌పూర్‌లో ఎరువుల కర్మాగార స్థాపనకు దుర్గాపూర్‌లో అలాయి ఉక్కు కర్మాగార స్థాపనకు తోడ్పడుతుందని తెలిపారు.

ఈ ఫ్యాక్టరీలు రెండు ఉత్పత్తిని ప్రారంభించేవరకు మూడును డి ఐదు సంవత్సరాలు పట్టుతుంది. ఈ ఫ్యాక్టరీలకు అవసరమైన యంత్ర సామగ్రిని జపాన్‌లోని ప్రయివేటు సంస్థలు సరఫరాచేస్తాయి. జపాన్ వచ్చేజూన్‌లో దుర్గాపూర్‌లో తారి చేపల పెంపకానికి సంస్థను ఏర్పరచగలదు. భారతీయ జలాలలోలభించే చేపల శాస్త్రీయపద్ధతులలోకమాయింపు చేయడంలో ఈ శిక్షణగూడా ఇవ్వగలదు.

రాష్ట్రపతి డా॥ ఎస్. రాధాకృష్ణన్

వచ్చేనెల 30న నగరానికి రాక

హైదరాబాదు, మే 6

రాష్ట్రపతి డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్ వారాలపాటు రాష్ట్రపతి నిలయంలో గడుపుటకై వచ్చేనెల 30న హైదరాబాదుకు విచ్చేస్తారు.

ఆర్యవైశ్య మహాసభ రజతోత్సవం

రాష్ట్ర కార్యవర్గ నిర్ణయం

సికింద్రాబాద్, మే 6

శ్రీశ్రీశ్రీ సత్యనారాయణగుప్త అధ్యక్షతనగతశనివారంనాడు ఇక్కడ జరిగిన ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్యమహాసభ కార్యవర్గ సమావేశంలో సభకు రజతోత్సవ జరపాలన్న నిర్ణయము తీసుకోబడినది. ఈ సందర్భములో యీ క్రిందివారితో ఆహ్వానసంఘం మేర్పాటు చేయబడినది.

అధ్యక్షులు పంథ్యక్షులు శ్రీయుతులు బి. ఓంకారప్రసాద్, బి. లింగయ్య, ఉప్పలగౌరీ శంకర్‌గుప్త, కార్యదర్శి శ్రీ కె.సి. గుప్త. శ్రీ గోలి ఈశ్వరయ్య వందన సమర్పణతో కార్యవర్గ సమావేశం ముగిసింది.

విశాఖ పట్టణంలో నౌకాస్థావరం నిర్మాణం

లోకసభలో ప్రశ్నలు

న్యూఢిల్లీ, మే 6

విశాఖపట్టణములో పెద్ద నౌకాస్థావరము మరియు డాకు యార్డు నిర్మాణము దశలవారీగా పూర్తి చేయబడునుదని నేడులోకసభలో కులోత్పం నస్సరా వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ రక్షణశాఖ ఉపమంత్రి డి. ఆర్. చ్యవన్ తెలిపారు.

దీని నిర్మాణానికై ప్రజాస్వామిక మిత్ర దేశాలను డి ప్రభుత్వము సహాయాన్ని కోరనున్నదా అని కమాండ్ ప్రశ్నించగా రక్షణ మంత్రి చ్యవన్ ప్రభుత్వము అవసరమైన ప్రాంతాల కల్గ మిత్రరాజ్యాలను డి సహాయాన్ని పొందుతూనే ఉన్నదన్నారు.

ఉత్తర సరిహద్దులలోకి సైన్యాల తరలింపు

అవసర చర్యల తీసుకునే స్వేచ్ఛ మనకు కలదని ప్రధాని స్పష్టీకరణ

న్యూఢిల్లీ, మే 6

ఉత్తరసరిహద్దులలో చైనా ఖాళీచేసిన ప్రాంతాలకు తన సైన్యాల భారతదేశం పంపుకొనవచ్చని ఈ సందర్భంగా అవసర చర్యల తీసుకొనుటకు మనకు స్వేచ్ఛగలదని నేడు లోకసభలో ప్రధాని నెహ్రూ పునరుద్ఘాటించారు.

చైనా ఏకపక్షంగా తీసుకున్న చర్యలవల్ల భారత సైనికుల సరిహద్దు ప్రాంతాలలోకి పంపడానికి ఏమైనా అడ్డంకులు ఉన్నాయా? అన్న మహావీర్ త్యాగి ప్రశ్నకు సమాధానమిస్తూ మనం అవసరమనుకునే ఎట్టి చర్యలు చైనా తీసుకోవడానికి మనకు స్వేచ్ఛ గలదన్నారు ప్రధాని నెహ్రూ.

తొలుత విదేశాంగ వ్యవహారాల స్టేట్ మంత్రి శ్రీమతి లక్ష్మీమేనన్ ఎస్.ఎం. బెనర్జీ వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ అస్సాం రైఫిల్స్ దళాలు కామెంగ్ సరిహద్దు డివిజనులోని కింజమానె వరకు పంపబడినాయని ఇవి బున్లూనద్దకువెళ్ళి భారత యుద్ధఖైదీలరాకకు వీలుగా కనుమల బాగుచేశాయని తెలిపారు.

కొలంబో ప్రతిపాదనల అనుసరించి సర్ మోహనులేఖవరకు భారత ప్రభుత్వము తన సైన్యాల పంపవచ్చునుకదా? అని హేజారునా ప్రశ్నించాడు. ఐనప్పుడు అస్సాం రైఫిల్స్ దళాలకు తోడు రెగ్యులర్ సైన్యాలను ఎందుకు పంపరాదని అడిగారు. ప్రధాని ఈ ప్రశ్నకు జవాబిస్తూ ఈ ప్రాంతాలకు ఇప్పటివరకు అస్సాం రైఫిల్స్‌మాత్రం పంపబడిఉన్నాయని అదనముగా సైన్యాన్ని పంపవలసినది లేనిది రక్షణ శాఖకు సంబంధించినవారు నిర్ణయించాలని అన్నారు.

నిజామాబాదు జిల్లా గ్రామాలలో చోరీలు

నిజామాబాదు, మే 6

గతనెల 28వ తేదీ రాత్రి 8 మంది దొంగలు జుక్కల్ గ్రామానికి చెందిన సయ్యద్ నబీ అనేవాని యింట్లో ప్రవేశించి తమవద్దవున్న లాఠీలతో యింట్లోవారిని కొట్టి రూ. 1008లు విలువ చేయు బంగారువెండి వస్తువులను దొంగిలించినట్లు జిల్లాపోలీసు కేంద్రకార్యాలయానికి అందిన వార్తవల్ల తెలుస్తున్నది.

నిజామాబాదు తాలూకా నాయకల్ గ్రామంలోని శ్రీ రాజేశ్వర్ రావు యింట్లో జరిగిన చోరీలో రూ. 8 వందలు విలువచేయు సొత్తు పోయినట్లు పోలీసు కార్యాలయానికి అందిన వార్తలో తెలుపబడినది. కామారెడ్డి తాలూకా బీబీపేటకు చెందిన పోలీసు అధికారులకు అందినవార్తలో రూ. 140లు విలువగల సొమ్ము అపహరించబడ్డట్లుపేర్కొనబడింది.

రెండురోజులక్రిందట నిజామాబాదు-బోధన్ రోడ్డు దావులో వున్న పొద్దార్ గ్రామానికి చెందిన గుడ్డలవర్తకుడు యెడ్వల్లి బజారుకుచెందిన బట్టల మూటకట్టుకొని సైకిలుపై వస్తుండగా ఒకగుర్తుతెలియజట్టు అతనిపై జడి కొట్టి జేబులోవున్న పైయిరూపాయల నగదును తస్కరించినట్లు చెప్పబడుచున్నది.

(మా.వి.)

ఎ.ఐ.ఆర్. భాషా యూనిట్లు

28 మందివిదేశీయులు పని చేస్తున్నటులు శ్యామ్‌నాథ్ వెల్లడి

న్యూఢిల్లీ, మే 6

ఆలిండియా రేడియో భాషా యూనిట్లలో పూర్తిగా భారతీయ ఉద్యోగులనే నిపడానికి ప్రయత్నం జరుగుతున్నదని సమాచార బ్రాడ్‌కాస్టింగ్ శాఖల ఉపమంత్రి శ్యామ్‌నాథ్ తెలిపారు.

ఎ.ఐ.ఆర్. యొక్క వివిధ భాషా యూనిట్లలో ప్రస్తుతం 29 మంది విదేశీయులున్నారు. చైనా భాషా యూనిట్‌లోని ఒక సభ్యుడు గూఢచారి చర్యలు చేస్తుండగా ఈమధ్యనే అరెస్టు చేయబడినాడని ఇట్టి సంఘటనలు ఇకముందు జరుగకుండా ప్రభుత్వము ఎట్టిజాగ్రత్తల తీసుకోగలదో తాము తెలుసుకోగోరుచున్నామని పి.వి. కామత్ ప్రశ్నించారు.

నగరంలో బక్రీద్ పండుగ

హైదరాబాదు, మే 6

జంటనగరాలలోని ముస్లిములు నిన్న బక్రీద్ పండుగను ఆనందంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంలో ఉదయం మసీదుల దు ప్రార్థనలు జరిగాయి. ఈద్గా మక్కామసీదుల దు జరిగిన ప్రార్థనలలో అధికసంఖ్యలో ముస్లిములు పాల్గొన్నారు.

లేఖావళి

సుగాలీ మెట్ట పశుసంపద పథకం

ఆర్యా!

పాణ్యం సమీపంలోని సుగాలీ మెట్టవద్ద పశుసంవర్ధక కేంద్రమొకటి 20 పండ్లనాడు నెలకొల్పబడినది. సుగాలీల పశుసంపదను అభివృద్ధిచేయుటకై యీకేంద్రంయిత్తోధికంగా కృషి చేస్తున్నది. పశుసంవర్ధక పథకము అమలుపరచక ముందు సుగాలీల పశుసంపద నానిరకానికి చెందనదిగా పేర్కొనబడేది. సుగాలీలు (కొండ తెగల వారు తమ పశుజాతికి చెందిన 6 రూడలను (ఒక్కొక్కదానిని)వంద రూపాయల చొప్పున విక్రయిస్తుండేవారు. స్కీం అమలుపరచిన తర్వాత ఒక్కొక్క దూడ ధర రూ॥ 150 లకు పెరుగుటతో యిక్కడి పశుసంపద పంపరాదని అడిగారు. ప్రధాని ఈ ప్రశ్నకు జవాబిస్తూ ఈ ప్రాంతాలకు ఇప్పటివరకు అస్సాం రైఫిల్స్‌మాత్రం పంపబడిఉన్నాయని అదనముగా సైన్యాన్ని పంపవలసినది లేనిది రక్షణ శాఖకు సంబంధించినవారు నిర్ణయించాలని అన్నారు.

పశువుల పెంపకం వ్యవహారాలలో పొందిన స్వానుభవాల దృష్ట్యాను, సుగాలీ పశుసంపద అభివృద్ధి సంస్థకు అధ్యక్షుడుగా వున్నానాకు యీస్కీం మరో 10 యేండ్ల పాటు యథాతథముగా అమలు జరిగితే యింతవరకు దీనికొరకు వెచ్చినమొత్తాలు సాధించిన సత్ఫలితాలు వృథా కావన్న అభిప్రాయం కలుగుతోంది.

ఈ పరిస్థితులదృష్ట్యా సుగాలీ మెట్టలో అమలు అవుతున్న పశుసంపద అభివృద్ధి పథకం విషయములో తీసుకొన్న నిర్ణయాన్ని పునరాలోచించి స్కీం యథాతథంగా అమలుజరిగేటట్లు చూడవలసి దని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఇట్లు

పి. వి. కృష్ణారావు

పాణ్యం 6-5-63 | పశుసంపద అభివృద్ధికేంద్ర అధ్యక్షులు, సుగాలీ మెట్ట.

బంగారు నగలు-విలువగల రాళ్ళ ఎగుమతి

ప్రోత్సాహక పథకాల ప్రకటన

న్యూఢిల్లీ, మే 6

బంగారు నగలు మరియు వస్తువుల ఎగుమతికి ప్రత్యేక స్కీమును నేడు అధికారికంగా ప్రకటి పబడినది. ముత్యాలు వజ్రాలు ఇతర విలువగల రాళ్లు ఎగుమతికిగూడా మరో ప్రోత్సాహక స్కీము ప్రకటి పబడినది. ఈ స్కీము ఫలితమై వెంటనేదీనికు డి అమల్లోనికి వస్తుంది.

బంగారునగల యెగుమతిస్కీములో నాలుగుభాగాలున్నాయి. (1) పథ్నాలుగు వన్నెకన్నా మించిన వన్నె కల బంగారు నగలు ఎగుమతి పోస్టుపార్సలు విమానాలద్వారా 2) పథ్నాలుగు వన్నెకంటె మించిన వన్నెకలల్ గారు నగల విద

హైదరాబాద్-ఎ

శుక్రవారం మే 8

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం 6-45 భక్తి రంజని: 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 ప్రస్తుతాంశము, 7-20 వి.వి. కనకదుర్గ వి. సావిత్రి దేవి, 7-45 ఎస్.ఎస్. బాలముకుంద్ ఖయాల్, 8-00 ఆ-వా, 8-15 ఎమ్. చిత్తరంజన్ వి. సరళ, ఎ.పి. కోమల 8-30 నేతి శ్రీరామశర్మ: స్వాతితిరునాళ్ కృతులు, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, (విజయవాడ నుండి రేలే), 1-00 మహిళా సమాజం 1-30 ఎస్. ఎస్. బాలముకుంద్: ఖయాల్, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 హైదరాబాద్ లివలె, 2-10 ఉ-వా, 2-20 హైదరాబాద్ లివలె, 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-20 కన్నడ ప్రోతలకు 7-00 తె-వా, 7-15 నిరాభినయ 7-30 హైదరాబాద్ లివలె, 7-45 ప్రసంగము (ఉర్దూ), 7-55 విరాట సంగీత, 8-00 దేవుళ్ళు అల్లుళ్ళయితే నాటిక (మద్రాస్ నుండి రేలే, 8-30 ఢిల్లీ నుండి రేలే, 8-45 ఢిల్లీ నుండి రేలే, 8-55 ప్రస్తుతాంశము, 9-00 ఆ-వా, 9-15 ఉ-వా, 9-30 ఢిల్లీ నుండి రేలే, 9-45 సుగమసంగీత, 10-00 ఎస్.ఎస్. బాలముకుంద్: ఖయాల్, 10-35 హైదరాబాదు లివలె 11-00 ప్రసార సమాప్తి

హైదరాబాద్-బి

89.42 మీ (3355 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె, 7-45 ప్రసార సమాప్తి.

49.02 మీ (6120 కిలోసై)

8-00 హైదరాబాద్ ఎ వలె, 9-00 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె, 2-00 స్వాతితిరునాళ్ కృతులు: వి. ఎస్.లక్ష్మీనారాయణన్, 2-30 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-20 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 వాద్యగోష్ఠి నిలయవిద్యార్థులు, 8-00 హైదరాబాద్ ఎ వలె, 9-15 ఆంగ్లంలో 9-30 హైదరాబాద్ ఎ వలె, 9-45 ఎమ్.ఎస్. సుబ్బులక్ష్మి (మద్రాస్ నుండి రేలే), 10-30 హైదరాబాద్ ఎ వలె, 10-35 ఎమ్.ఎస్.సుబ్బులక్ష్మి (మద్రాసు నుండి రేలే), 11-00 ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-35 ప్రసార విశేషాలు, 6-45 భక్తిరంజని హైదరాబాద్ నుండి రేలే), 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 నేటి విశేషం, 7-20 చతురంగము: 7-30 మదీనాసాహెబ్, 8-00 ఆ-వా. 8-15 హైదరాబాదువలె 8-30 హైదరాబాద్ వలె 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికులకార్యక్రమం 1-00 మహిళా సమాజం (హైదరాబాద్ నుండి రేలే), 1-30 భారత దేశము: చైనా భూతం రూపకం, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-20 గ్రామస్థుల కార్యక్రమము: 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 ఆంగ్లంలో ప్రసంగం, 7-45 ప్రకటనలు, 8-00 దేవుళ్ళు అల్లుళ్ళయితే నాటిక (మద్రాస్ నుండి రేలే), 8-30 ఢిల్లీ నుండి రేలే, 8-45 ఢిల్లీ నుండి రేలే 8-55 ప్రస్తుతాంశం, 9-00 ఆ-వా, 9-15 ఆంగ్లంలో 9-30 ఢిల్లీ నుండి రేలే, 9-45 ఎ. ఎస్. సుబ్బులక్ష్మి (మద్రాస్ నుండి రేలే), 10-35 మద్రాసువలె 11-00 ప్రసార సమాప్తి.

ఇండియాకు 5 కోట్ల డాలర్లు జపాన్ సహాయం

టోకియో, మే 6

భారత దేశానికి జపాన్ నుండి లభించనున్న మూడవ ఋణం 5 కోట్ల డాలర్ల మేరకు ఉండగలదని వాషింగ్టన్ నుండి ఇక్కడికి అందిన వార్తలనుబట్టి తెలుస్తున్నది.

గతవారం భారత సహాయక సంస్థ వాషింగ్టన్‌లో రెండు రోజులపాటు సమావేశమైనది. మొత్తం పది కోట్ల డాలర్లు ఋణం ఇవ్వాలన్న భారత దేశం అభ్యర్థనను ఈ సంస్థ సూత్రప్రాయంగా ఆమోదించినట్లు తెలుస్తున్నది. మొత్తం ఋణంలో 5 శాతము మేరకు జపాన్ ఈవరకే అందజేసింది.

కర్నూలు పట్టణ అభివృద్ధి

అంతా సహకరించినప్పుడే సాధ్యమని పురపాలక సంఘ అధ్యక్షుని ప్రకటన

మామిలేఖరి,

కర్నూలు, మే 6

"పురపాలకసంఘ సభ్యులు, ఉద్యోగస్థులు నాకుసంపూర్ణ సహకారమిచ్చి, పట్టణాభివృద్ధి కార్యక్రమాన్ని సక్రమంగా జరిపినప్పుడే కర్నూలు పట్టణం అన్నివిధాల అభివృద్ధి జరుగుతుందని" పట్టణ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పాలాది రామయ్య తనను నూతనముగా పురపాలక సంఘ అధ్యక్షునిగా ఎన్నికచేసిన సందర్భంలో స్థానిక పురపాలక సంఘ ఉద్యోగస్థులు సన్మానించినప్పుడు తెల్పారు.

ప్రారంభంలో శ్రీ [illegible] తులు అబ్దుల్ మజీద్, హైదర్, సయ్యద్ బేగ్, సుబ్రహ్మణ్యశ్రీ, పి. అబ్రహాం, పి. వెంకట్రామయ్యగార్లు మాట్లాడుతూ పురపాలక సంఘ కార్యాలయ భవనమును నూతనముగా నిర్మించాలని, ఉద్యోగస్థుల పిల్లలకు విద్య, వైద్య సౌకర్యాలు ఉచితంగా కలుగజేయాలని, నూతనాధ్యక్షునిచే అన్నివిధాల సహకారమిచ్చేందుకు వున్నట్లు తెల్పారు.

తర్వాత పురపాలక సంఘ అధ్యక్షుడు శ్రీ పాలాది రామయ్య ఉద్యోగస్థులకు అల్పాహారవిందు చేశారు.

కర్నూలులో చక్కెర కొరత

కర్నూల్, మే 6

కర్నూలు పట్టణములో చక్కెర కోసము ప్రజలు చాల కష్టపడుచున్నారు. చక్కెర పట్టణంలో దొరకకపోవడమేగాక అధిక ధర పెరిగివది. కంట్రోలువల్ల చక్కెరను దాచి పెట్టినట్లు కనబడి ది. అయితే నేడు ప్రభుత్వము కర్నూలు పట్టణ లోని దోకు వ్యాపారస్తులను కేటాయించినట్లు తెలిసి ది. కాని పట్టణానికి రావలసిన చక్కెర లేదు. [స్వ. వి.]

అక్రమ చంపిన తమ్ముడు అరెస్టు

న్యూఢిల్లీ, మే 6

సదార్ బజార్‌లోని ఒకదుకాణంలో పనిచేయు కార్మికుని భార్య శ్రీమతి కెల్లా అనే 28 యేండ్లయువతిని ఆమె తమ్ముడు కేల్ (అనే 23 యేండ్ల యువకుడు) కరోల్ బాగ్ ప్రాంతంలోని రోడ్డుప్రక్కన మొన్నరాత్రి హత్యచేసినట్లు పోలీసులకు అందిన వార్తలో తెలుపబడినది. శ్రీమతి కెల్లాకు నలుగురు పిల్లలున్నారట.

శ్రీమతి కెల్లాను ఆమె భర్త వ్యభిచార వృత్తిలోకిది పినమని ఆకుటుంబీకులను సంఘంలో వెలివేయటం జరిగినదని తెలుస్తున్నది. ఈ కారణాన శ్రీమతి కెల్లాను ఆమెసోదరుడు మందలించినప్పటికి ఆమె వినలేదని తెలుస్తున్నది. రాత్రి ఇయిదోరోడ్డులో శ్రీమతి కెల్లాను ఆమె సోదరుడు పట్టుకొని కత్తితో పొడిచి గాయపర్చాడని చెప్పబడుచున్నది. చికిత్స నిమిత్తం ఆసుపత్రిలో చేర్చినతర్వాత ఆమె కత్తిపోట్ల గాయాలతో మృతిచెందింది. అనంతరం కేల్ పోలీసులకు వశమైనాడు. పోలీసులు వానిని ఒక మేజిస్ట్రేట్ వద్ద హాజరు పరచగా 2 రోజులపాటు జుడిషియల్ కస్టడీలో సుంచవలసినదని మేజిస్ట్రేట్ ఉత్తర్వు లిచ్చారు.

ఇండియా, జపాన్ టీమ్స్‌కు పోటీ

టోకియో, మే 6

ఇండియా - జపాన్ సంయుక్త మండలి టెనిస్‌కు ఫైనల్ రివర్స్ సింగిల్స్ మ్యాచి వర్షం మూలముగా రెండవ మారు నేడు వాయిదాపడింది.

సింగిల్స్ మరియు డబుల్స్ పోటీలో భారతజట్టు 2-1 పాయింట్లతో నెగ్గింది.

సంఘసేవకు స్త్రీలు అంకితం కావాలి: విజయలక్ష్మి ఉద్బోధ

మద్రాసు, మే 6

సంఘసేవకు స్త్రీలు అంకితం కావాలని మహారాష్ట్ర గవర్నరు శ్రీమతి విజయలక్ష్మి పండిట్ నిన్న ఇక్కడ ఉద్బోధించారు.

ఇక్కడ ఆంధ్ర మహిళా సభలో నర్సులకోసం నిర్మితమైన ఒకహాస్టల్‌కు ఆమె ప్రారంభోత్సవం చేశారు. జాతికి సేవచేయడానికి స్త్రీలు ప్రతి అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు.

అవకాశాలను వినియోగించుకోడం పల్లనే తన నొక వ్యక్తిగా తయారైనానని గవర్నరు అన్నారు. తనకు లభించిన ప్రతి అవకాశాన్ని వినియోగించుకున్నానని అన్నారు.

ఈ ఆంధ్రమహిళాసభకు స్థాపించిన శ్రీమతి దుర్గాబాయి దేశముఖ్‌ను గవర్నరు విజయలక్ష్మిపండిట్ అభినందించారు. ఆమె స్త్రీల అభ్యుదయం కోసం చేస్తున్న కృషిని ప్రశంసించారు.

బేసిక్ శిక్షణాలయసంస్థ

భవనానికి కేంద్ర విద్యామంత్రి డాక్టర్ శ్రీమాలి శంకుస్థాపన

పశ్చిమార్జి, మే 6

మధ్యప్రదేశ్ ప్రభుత్వము ఇక్కడ ఏర్పాటుచేస్తున్న ప్రాథమిక శిక్షణాలయానికి కేంద్రవిద్యామంత్రి డాక్టరు కె.ఎల్. శ్రీమాలి శంకుస్థాపన చేశారు.

ప్రభుత్వము ఆశించినదగా బేసిక్ విద్యావధకం విజయాన్ని సాధించకపోయినా ఈ పథకం తగు ప్రయోజనకరమైననందులో సందేహము లేదని డాక్టరు శ్రీమాలి అన్నారు. "పెక్కు అభివృద్ధి చెందిన దేశాలలో వృత్తి విద్యకు ప్రాధాన్యం ఇవ్వబడుతున్నది. నేటి పరిస్థితులలో ఇట్టి విద్యఅవశ్యకత హెచ్చుతున్నదే కాని తగ్గదు లేదు. ఏవిద్యావధకమైనాసఫలతం కావాలంటే విద్యార్థులు కావాలి. అట్టి కొరతను తీర్చుట ప్రస్తుత ఆవశ్యకత" అని డా॥ శ్రీమాలి అన్నారు.

ఈ కార్యక్రమంలో పంజాబ్ ముఖ్యమంత్రి ప్రతాపసింగ్ కైరాన్ నుండా ప్రసంగించారు.

లియోపాల్డువిల్ పోలీస్ తిరుగుబాటుదార్లపై కఠినచర్యలు

కాంగో ప్రభుత్వం హెచ్చరిక

లియోపాల్డువిల్లి, మే 6

గతశుక్రవారం పోలీసులు లియోపాల్డువిల్లిలో తిరుగుబాటుచేయడము నేరమన్ని ఇట్టి తిరుగుబాటులో పాల్గొన్నవారు ప్రోత్సహించినవారు శిక్షింపబడుతారని కాంగో ప్రభుత్వము హెచ్చరించింది. ఈ పోలీసు తిరుగుబాటు రేపలు నేతనాలహెచ్చింపునకు సంబంధించినదిగా భావించుటకు వీలులేదని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు సూచించారు.

లియోపాల్డువిల్లిలో ఇరిగిన పోలీసు తిరుగుబాటుకు రాజకీయ ఉద్దేశ్యాలు ఉన్నాయని గూడా భావించబడుతున్నది. ఈ తిరుగుబాటుకు కారకులైనవారు ఇందు పాల్గొన్నవారు చాలామంది వారి ఉద్యోగాల నుండి తొలగింపబడుతారు. వీరు తిరిగి పోలీసుశాఖలో ఉద్యోగంలోకి తీసుకోబడరు.

నీళ్ళకుండీలో పడి బాలిక దుర్మరణం

హైదరాబాదు, మే 6

చెంచలగూడాలోని ఒక చిన్న నీళ్ళకుండీలో 4 యేండ్ల బాలిక తెలుగన్న ప్రమాదవశాత్తు పడి దుర్మరణం పాలైనట్లు తెలుస్తున్నది. ఆ పిల్లనివాసస్థలం దాపులలోవున్న నల్లావద్ద ఆ బాలిక 5 యేండ్ల వయస్సుకల తన అన్నతో ఆడుతూ ఆనల్లాదాపులోవున్న మూడు నాలుగు అడుగుల తోతుగల నీళ్ళకుండీలో అకస్మాత్తుగా పడిపోయి దని చెప్పబడుతున్నది. ఈ బాలికతో ఆడుతున్న పిల్లవాడు యీ సంఘటనను గమనించి ప్రక్కనవున్న యింటికి వెళ్ళి తల్లిదండ్రుల కీవిషయం చెప్పినవెంటనే తండ్రివచ్చి నీటిలోపడ్డ బాలికను వెలికితీసి చికిత్సనిమిత్తం పోలీసు ఆస్పత్రిలో చేర్చిన తర్వాత ఆ బిడ్డ మృతి చెందింది. (ఎ.ఎస్.ఎస్.)

డంకన్ శాన్స్ లండన్ ప్రయాణం

బొంబాయి, మే 6

బ్రిటిష్ కామన్‌వెల్త్ సంబంధాల కార్యదర్శి డంకన్ శాన్స్ నేడు కరాచీ మీదుగా లండన్ ప్రయాణమైనారు.

వారివారి నామవారాలు

మెసర్స్ కల్వసూర్యనారాయణ

ఉస్మాన్‌గంజ్ అండ్ కమీషన్ ఏజంటు

ఫోన్ నెం. 41412 (42262)

హైదరాబాద్, 6 మే

(క్వింటల్ ధరలు)

(క్వింటల్ అంటే 100 కిలోగ్రాములు

పాలకులు బియ్యం	52-00 53-75
గుజ్జులు	55-00 57-00
నెం 19 నెంబర్లు	50-00 56-00
దొడ్డు బియ్యం	48-00 51-00
బసంగి	49-00 52-00
వానకరాంలు	58-00 58-00
బంగారు తీగెలు	64-00 66-00
గొట్టె బియ్యం	44-00 49-00
24 నెంబర్లు	60-00 68-00
ఎస్. కె. కె. బియ్యం	60-00 67-00
కొత్తసాంబర్లు	59-00 67-00
పాత సాంబర్లు	64-00 77-00
కుసుమ బియ్యం	59-00 60-00
పచ్చజొన్నలు	84-00 85-50
చట్టిజొన్నలు	29-00 34-00
తెల్లజొన్నలు	44-00 48-00
పసుపు	140-00 148-00
కందులు పెదవి	60-00 63-63
కందులు చిన్నవి	54-00 56-50
మినుములు	67-20 73-00
సెనగలు	44-00 45-50
పెసలు	40-00 48-00
ఉలవలు	30-00 31-00
తెల్లం	70-00 85-00
మిరపకాయలు	200-00 270-00
చింతపండు	50-00 70-00
ఉల్లిగడ్డ	18-00 18-00
యెల్లిగడ్డ	60-00 80-00
తెల్లనువ్వులు	90-00 105-00
ఆముదాలు	55-00 56-00
ధనియాలు	70-00 76-00
కుసుమలు	42-00 44-00

కవిసమ్రాట్ విశ్వనాథకు సన్మానం

విజయవాడ, మే 6

కవిసమ్రాట్ శ్రీ విశ్వనాథ సత్యనారాయణకు ఈ మధ్య శ్రీ రామదాసాశ్రమ గ్రంథాలయంలో శ్రీ పాటిబండ అప్పారావు అధ్యక్షతన సన్మానము జరిగి ది.

శ్రీ జి. సమత్యాయ సత్యనారాయణకు నూతన వస్త్రాది సన్మానపత్రం సమర్పించారు. శ్రీ మల్లెల శ్రీరామమూర్తి కూడా నూతనవస్త్రాలు సమర్పించారు.

స్టేషన్ డైరెక్టరు శ్రీ డి.ఎన్. సేన్‌గుప్త, శ్రీ ఆచంట సూర్యనారాయణమూర్తి, శ్రీ జమ్ములమడక మాధవ రామశర్మ ప్రభృతులు ప్రసంగించారు. (స్వ.వి)

దస్తూరి—శాస్త్రి రిపోర్టులోని ప్రథమభాగం వెల్లడిపై దర్యాప్తు

న్యూఢిల్లీ, మే 6

వివియన్ బోస్ కమిషన్ విచారణలపై సిద్ధం చేయబడిన దస్తూరి శాస్త్రి రిపోర్టు మొదటిభాగం వెల్లడిఅవడాన్ని గూర్చి దర్యాప్తు జరుపవలసినదిగా భారత ప్రభుత్వం ఉత్తర్వు జారీ చేసిందని పార్లమెంటరీ వ్యవహారాలమంత్రి సత్యనారాయణ సిన్హా నేడు రాజ్యసభలో తెలిపారు.

ఇలాతి పల్కు పెద్దది	92-00 96-00
ఇలాతిపల్కు సం॥ 15	68-00 78-00
బన్సీ గోధుమలు	60-00 70-00
శర్బతి గోధుమలు	51-00 53-00
కంది పప్పు పెద్దది	80-00 82-00
కంది పప్పు చిన్నది	72-00 74-00
సెనగ పప్పు	53-00 55-00
మినుప పప్పు	100-00 102-00
పెసరపప్పు	66-00 68-00
ల్కు-నూనె 10కిలో	17-00 17-25
కల్నిపిండి	24-25 24-50
అనుములు	40-00 42-00
పత్తిగింజలు	63-00 98-00

శుభ కార్యముల కొరకు క్రొత్త సరుకులు

VISIT C.M. KENCHEY'S
BN BHAGYA-NAGAR
CLOTH STORE
CLOTH STORES
ESTD. 1919 SULTAN BAZAR, KOTHI - HYDERABAD.A.P.

బిన్నీ బట్టలు ఒక అడుగు ముందుగా ఉంటాయి



ఫియస్టా మదరలుపోని ప్రింట్స్ అనేక రంగుల్లో



బాగా మన్నే డ్రిల్‌లో [illegible]



గ్రాండెల్లా అందంగా బాలాకాలం మన్నుతుంది

ప్రతి సంవత్సరము బిన్నీ సంఘము ఈ క్రింది 85 మిలియను మీటర్ల పైబడి బట్టను ఉత్పత్తిచేసి అమ్ముతూంది :	
నూలు షర్టింగులు	మేఫెయిర్, కాంకరర్, గ్రాండెల్లా, అస్టాలిన్, సింఫనీ, గోల్డు స్టాండర్డ్, కారోలిన్, మొకోలిన్ మరియు సురెల్లా.
నూలు సూటింగులు	కాన్‌సల్, గాబర్డీన్ డ్రిల్, టొరుల్లో, మీడియమ్ మరియు వైన్ టస్సూరులు.
మదతలుపోని బట్ట మరియు సూటింగులు	ఫియస్టా, హనావా మరియు సెలెబ్రిటీ.
"బిన్‌లిన్" (డ్రిప్‌డ్రై బట్టలు)	సఫైర్, సఫారీ
ఉన్ని/నూలు	కాట్స్‌వాల్ మరియు అంగోలా.
'టెరిలీన్'/ ఉన్ని	వార్సిటీ సూటింగ్.
రెయాన్/ నూలు	ఆర్టిలిన్ మరియు రవీరా సూటింగులు.
అచ్చమైన శిల్కులు	జార్జెట్, షిఫాన్ మరియు మృదువైన శిల్కు చీరలు, షర్టింగులు, దోవతులు మరియు అంగవస్త్రములు.
ఇంట్లో కావలసిన బట్ట	దుప్పట్లు, టెర్రీ తువ్వాళ్లు, హాక్ బాక్ తువ్వాలు గుడ్డ మరియు సర్టిఫికెట్టెలు.
సాధారణ ఉపయోగానికి బట్ట	చలువ చేసినవి, కాకీ & రంగు చేసిన డ్రిల్లులు సెల్యులర్ మరియు క్రేప్ షర్టింగు, కేస్‌మెంట్ బట్ట, కేబిల్ కార్డ్, బెడ్ షర్ట్ కార్డ్, లాంగ్‌క్లాత్, Hg రగ్గు మరియు కాన్వాస్.
బిన్ బెక్స్ చేసిన బట్టలు	షర్టింగులు, చీరలు, లుంగీలు, స్పన్ శిల్కు, తువ్వాళ్లు, దుప్పట్లు. ఫర్నిషింగ్ బట్టలు, బల్ల గుడ్డలు. చేతిగుడ్డలు కేస్‌మెంట్ బట్ట వగైరా.



ముగ్ధవరచే జోడింపులు, ఆర్టిలిన్, మరియు కాంకరర్, టొరుల్లో, హనావా మరియు మేఫెయిర్

BINNY'S FABRICS
BINNY & CO. (MADRAS) LTD

మీకు కావలసిన బిన్నీ బట్టలు మరియు బిన్ బెక్స్ చేసిన బట్టలు మాఅనుమతిపొంది ఈ సైన్ బోర్డును ప్రదర్శించే బిన్నీ స్టాకిస్టులవద్ద కొనండి.

ముఖ్య సూచన : జాగ్రత్తతో ఉతుకుతే రంగు దిగక బట్టలు మన్నుతాయి — ఉడక పెట్టవద్దు — రెంటికి అసాధ్యము.

బిన్నీ—బట్టలకు పెట్టినదిపేరు

ది బకింగ్‌హామ్ & కర్ణాటక్ కంపెనీ లిమిటెడ్, ది బెంగుళూరు వూలెన్, కాటన్ & సిల్క్ మిల్స్ కంపెనీ లిమిటెడ్, బిన్నీ & కంపెనీ (మద్రాసు) లిమిటెడ్ వారి కాళిక

అద్భుతమైన రీవ సంయుక్త వారం

మీరు చూశారా?

అనుపూర్వా వారి చదువుకున్న అమ్మాయిలు

నవయుగ

దర్శకత్వం: ఆదుర్తి సుబ్బారావు.

నిర్మాత: డి. మధుసూదనరావు బి. ఏ. — సంగీతం: ఎస్. రాజేశ్వరరావు

దీపక్ హైదరాబాద్ ఆటలు: 2-30, 6-00, 9-30. — అంజలి సికింద్రాబాద్ ఆటలు: 2-30, 6-15, 9-30.

14 వ సంయుక్త వారం

1962 సంవత్సరంలో బహుమతి పొందిన ఉత్తమగాథా చిత్రం.

చిత్రాలయా సమర్పించు శ్రీధర్ వారి:

దిల్ ఏక్ మందిర్

తా॥ మీనాకుమారి, రాజేంద్రకుమార్, రాజ్‌కుమార్, మహమూద్, సుభాషిణి.

కథ, దర్శకత్వం: శ్రీధర్ — సంగీతం: శంకర్-జైకిషన్

నౌరంగ్-హైదరాబాద్ ఆటలు: 3-30, 6-30, 9-30. — ప్యారడైజ్-సికింద్రాబాద్ ఆటలు: 6-30, 9-30

మరియు హబీబ్—నాందేడ్. —చిత్రలోక్ విడుదల

ఇండియా- పాకిస్తాన్ వివాదం:

'ఏ స్థాయిలో నైనాసరే' సమస్యలను పరిశీలించడానికి ఇండియాకు నిరభ్యంతరం

లోకసభలో ప్రధాని నెహ్రూ ఉద్ఘాటన

న్యూఢిల్లీ, మే 6

"ఏ స్థాయిలో నైనా సరే" ఇండియా-పాకిస్తాను మధ్య గల సమస్యలను పరిశీలించడానికి భారత ప్రభుత్వానికి ఎట్టి అభ్యంతరములేదని ప్రధానమంత్రి నెహ్రూ నేడు లోకసభలో చెప్పారు.

అపరిష్కృతమైన సమస్యలన్నిటిపై పాకిస్తాన్‌తో శిఖరాగ్రస్థాయిలో సంభాషణలు జరపడానికి ప్రభుత్వము సంకల్పిస్తున్నదా అని శ్రీ హేంబారువా అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ నెహ్రూ పై విధముగా అన్నారు.

ఆ స్థాయిలో సంభాషణలు జరపడానికి పరిస్థితులు అనుకూలముగా ఉండాలని నెహ్రూ అన్నారు. "ఇండియా ఏకపక్షముగా అలా చేయదు" అన్నారాయన.

పాకిస్తానీయులు అస్సాంలోనికి చొచ్చుకు రావడముపై అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానమిస్తూ, అస్సాం ప్రభుత్వము గైకొన్న చర్యల ఫలితముగా పాకిస్తానీయుల ప్రవేశాన్ని నిరోధించడము జరిగిందన్నారు. పాకిస్తాన్ ముస్లిం జాతీయులను పాకిస్తానుకు పంపించిన దానికి ప్రతిగా పాకిస్తాన్‌లో ఉన్నకొన్ని హిందువుల కుటుంబాలు ఇండియాలోనికి నెట్టివేయబడిన వని ఆయన వెల్లడించారు.

కోహినూర్ గ్లాస్ ఫ్యాక్టరీ కార్మిక సంఘ నూతన కార్యవర్గం

హైదరాబాద్, మే 6

కోహినూర్ గ్లాస్ ఫ్యాక్టరీ కార్మిక సంఘ సమావేశం గత వల 27వయూనియన్ అధ్యక్షులు శ్రీ బి. చంద్రయ్య అధ్యక్షతన జరిగినది. సమావేశములో సంస్థకు జరిగిన యెన్నికలలో సంఘ నూతన కార్యవర్గానికి యీ దిగువ వారు యెన్నికయినారు. సలహాదారు శ్రీ జి. సంజీవరెడ్డి ఎం.ఎల్.ఏ., అధ్యక్షులు శ్రీయుతులు ఎస్.ఎం. రామస్వామి, యం. స్వామి, కె. నరసింహ, ప్రధాన సంయుక్త కార్యదర్శి జింగ్ కార్యదర్శులు శ్రీయుతులు పి. పెంటయ్య, పి. విశేశం, యం. నరసింహ, బి. నరసింహ, కె. మల్లయ్య. కోశాధికారి శ్రీ పి. భాపయ్య మరో 7 గురు సభ్యులుగా ఎన్నికయినారు.

ఆసియా వార్తాఏజెన్సీల సంస్థ కార్యవర్గ సభ్యుల రాక

బొంబాయి, మే 6

ఆసియా వార్తాఏజెన్సీల సంస్థ కార్యవర్గానికి చెందిన ముగ్గురు సభ్యులు బోర్డు సమావేశంలో పాల్గొనేందుకు ఈవారాంతములో బొంబాయికి చేరుకున్నారు.

సభ్యుల పేర్లు:- టోకియో వార్తాసర్వీస్ (టోకియో) డైరెక్టర్ దాయ్‌టోక్ అంతారా జకార్తా కార్యవర్గ సభ్యుడు శ్రీ జమాలుద్దీన్ అదినిగోరో, మనిలా ఫిలిప్పైన్స్ వార్తా సర్వీస్ మేనేజర్ అబద్ సంతోష్.

ఈ కార్యవర్గానికి ఇండియా అధ్యక్షత వహిస్తున్నది. ప్రెస్ ట్రస్టు ఆఫ్ ఇండియా ప్రాతినిధ్యం వహిస్తున్నది.

1961 డిసెంబర్‌లో జాకార్తాలో జరిగిన యునెస్కో సమావేశం అనంతరం ఈ ఆసియా వార్తా ఏజెన్సీల సంస్థ ఏర్పాటు చేయబడినది.

నేడు రేపు ఈ బోర్డు రెండు రోజుల పాటు సమావేశం కానున్నది.

మోమిన్‌పేటలో అధ్యాపక్ మందిర్ నిర్మాణం

మోమిన్‌పేట, మే 6

రాష్ట్రోపాధ్యాయ సంఘము, మోమిన్‌పేట సమితి కార్యవర్గము, సంఘ ఉపాధ్యక్షులు శ్రీ యస్. సుబ్రహ్మణ్యం అధ్యక్షతను గత వారం యిచట సమావేశమై ఉపాధ్యాయుల సంక్షేమమునకై మోమిన్‌పేటలో వెల కొల్పబడే "అధ్యాపక్ మందిర్" నిర్మాణమునకై సమితిలోని ప్రతి ఉపాధ్యాయుడు సవరించిన స్కేలు ననుసరించి పొందిన తేక పొందనున్న పరియర్స్‌లో ఒకనెల వేతనాలన్ని విరాళముగా ఇవ్వవలసిందని అభ్యర్థిస్తూ తీర్మానించింది.

ఆంధ్రోపాధ్యాయుల అమర్చలో నున్న ఏజన్సీ అలవెన్సును, రాకపోకల సౌకర్యాలు లేని మోమిన్‌పేట సమితికి కూడ వర్తింపచేసిన సమితిలో పనిచేయుటకు విముఖత్వాన్ని తెలిపే ఉపాధ్యాయుల నాకర్షింపగలదని మరియొక తీర్మానంలో రాష్ట్రప్రభుత్వ అర్థించబడింది.

కేంద్రసాధారణ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ప్రధానోపాధ్యాయుని అలవెన్సు, అధికారుల ఉత్తర్వులపై బ్లాక్ ఆఫీసుకు పిలిపి పబడే ఉపాధ్యాయులకు టి. ఎ. మంజూరు చేయాలని మరియొక తీర్మానంలో కోరబడింది. పెరుగుచున్న అధిక ధరల దృష్ట్యా ప్రతి ఉపాధ్యాయునికి మైసూరు, మద్రాసు రాష్ట్రాలలోవలెరు. 10 కరువు భత్యం అదనముగా యివ్వాలని కోరుతూ మరియొక తీర్మానం ఆమోదింపబడింది. 1-11-61 తర్వాత నియుక్తులైన గ్రాడ్యుయేట్లకు రు. 80-150 స్కేలు కాక రు. 130-250 అనువర్తింప చేయాలని కోరుతూ కడపటి తీర్మానంలో కోరబడింది.

కవిత్వావ గాహనకు భాషా పరిశ్రమ అవసరం

దయానందగ్రంథాలయసభలో శ్రీ దీపాల పిచ్చయ్య శాస్త్రి అభిభాషణ

(గోలకొండ పత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 6

"ప్రాచీనకవుల కావ్యాలలోని విషయాలు తెలుసుకోవాలంటే మనం పాండిత్యాలోనికి దిగాలి. కవిత్వం అర్థం కావాలంటే భాషలో కృషి చేయాలి. సంస్కృతంతో పరిచయం చేసుకోవాలి. భాష రావాలి? ఎట్లా వస్తుంది....? కావ్యాలు చదవాలి" అని ప్రముఖ పండితులు శ్రీ దీపాల పిచ్చయ్యశాస్త్రి నిన్న ఇక్కడ అభిభాషించారు.

ప్రకృతిలో, మానవునిలో ఎన్ని రుచులు, భేదాలు ఉన్నాయో అన్ని రకాల కవిత్వం ఉంది. ఎవరికి కావలసింది వారు వాడుకుంటారు.

శ్లేష, అలంకార సహితమైనకవిత్వం కొందరుకవులుచేశారుఆకవులపైలిఖితులు సుకోవాలంటే వాటిని చదివి తీరాల్సిందే. వారు ప్రదర్శించిన ప్రజ్ఞను చూసి సంతోషించాలి. అందరు కవుల రచనల చదవాలి. అని శ్రీ పిచ్చయ్య శాస్త్రి అన్నారు.

ఛాదర్‌ఘాట్‌లోని దయానంద గ్రంథాలయ ఉత్సవానికి వారు అధ్యక్షత వహించారు.

అంతకు ముందు గ్రంథాలయ అధ్యక్షులు శ్రీ పిచ్చయ్యశాస్త్రిని, వక్త్రి శ్రీమతి పి. యశోదారెడ్డిని పరిచయం చేశారు, కార్యదర్శి గ్రంథాలయం సాధించిన అభివృద్ధిని వివరంగా పేర్కొన్నారు. ఆదాయ వ్యయాలకు సంబంధించిన విషయాలను తెలియజేశారు,

స్థానిక కళాశాలలో ఆంధ్రోపన్యాసకురాలైన శ్రీమతి యశోదారెడ్డి ప్రసంగిస్తూ ఆంధ్ర భాషలో అనాది కాలంనుంచి ఉత్కృష్టమైన గ్రంథాలెన్నో ఉన్నాయి. అయితే స్త్రీ కర్తృత్వంగల గ్రంథాలు అట్టే లేవు దానికి కారణం స్త్రీలలోశక్తిలోపముగానీ, బుద్ధిహీనతగానీ కాదు. సమాజములో జరిగే పరిణామాలు రాజకీయ మార్పులపై ఆధారపడి ఉంటుంది. అదే స్త్రీ లోకంపై పడిదని ప్రస్తావించారు.

స్త్రీలు రచనలు చేయలేకపోవడానికిగల కారణాలను వివరిస్తూ, మధ్యయుగం నాటి దైన్యస్థితినీ, బాల్య వివాహాల పర్యవసానాలను, ఆనాటి సాంఘిక వ్యవస్థలో స్త్రీపాత్రీకులు కనుగా, విస్పష్టంగా, సోదాహరణంగా ఆమె వివరించారు. అనంతరం సాహితీ లోకంలో మొల్ల అధిష్టించిన స్థానాన్ని ఆమె రామాయణంలోని వివిధ ఘట్టాలను శ్రీమతి యశోదా రెడ్డి వివరించారు. మొల్ల కవితావైదుష్యాన్ని నిపుణంగా ఆమె చర్చించారు.

"మొల్ల పతితలను ఆలోచనలకు గురిచేసే రచనలు చేసింది. వినయం, సభ్యతారుచి ఈమెలో ఉంది. అని నీతిగా, అశ్లీలముగా ఈమె రచనలు చేయలేదు. శృంగార దృశ్యాలను సభ్యతతో వర్ణించింది. విరహతాపాన్ని కూడా ఎంతో ఉదాత్తంగా అభివర్ణించింది. మనోభావాలను బాగా చిత్రించింది. ఇంత చిన్న కావ్యాన్ని సర్వలక్షణ సంపన్నంగా రచించింది. వేదంలా ఉంటుంది ఈ రామాయణం. ఇందులో లక్షణం ఉంది. కావ్యం ఎలా ఉండాలో అలా ఉంది అని ఆమె అన్నారు.

తర్వాత శ్రీ పిచ్చయ్యశాస్త్రి మాట్లాడుతూ మొల్ల ఎంత సుబోధకంగా రాసినా, మనం కొంత భాష అలవర్చుకోవాలి. చమత్కారాలు అర్థంకావాలంటే కాస్త మనం ప్రయత్నం చేయాలి. భాష అలవర్చుకోవలసిన పని ఉంది అన్నారు.

ప్రౌఢకావ్యాలు అందరికీ ఆనందం ఇవ్వవనీ, అయితే కవులుకొంచెం శ్రద్ధ దిగి, కొంత శ్రమ తగ్గించుకోవడం మంచిదనీ. "సుమార్తైన" కావ్యాలు రాస్తే అందరూ చదువుకుంటారనీ శ్రీదీపాల వారు అన్నారు.

నేడు కవులు పెద్దస ఖ్యలో బయలుదేరారనీ, అదీ మంచిదేనని సంతోషమేనని అన్నారువారు అయితే జిల్లెడపత్రి వారిలో ఇద్దరు ముగ్గురికన్న యెక్కువమంది నిల్వరని అన్నారు.

వినువ్యవస్థేనగాని గ్రంథాల విలువ తెలియదనీ, సక్రమ మార్గాలలో విమర్శవస్తే యెతో బాగుంటుందనీ, వారు అన్నారు.

అనంతరం గ్రంథాలయ సభ్యులు పలువురు పాటలు పాడారు.

నగరంలో వార్తలు

చిక్కడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవం

ఈనెల 8వ తేదినుండి గురువారం 16 వరకు ప్రతిదినం ఉదయం 8 గంటలనుంచి వేదపారాయణ హోంబలిహారతాదులు శ్రీ స్వామివారి సేవలు మధ్యాహ్నం 12 గంటల వరకు చిక్కడపల్లిలోని వేంకటేశ్వర దేవాలయంలో జరుగును. సాయంత్రం 6 గంటలనుంచి శేషవాహనాదిసేవలు, 10 గంటల నుంచి హరికథలు, భజనలు గూడా ఉంటాయి. వైశాఖ బ. 4 ఆదివారం, 12-5-63 సాయంత్రం 6 గంటలనుంచి శ్రీస్వామివారి కల్యాణమహోత్సవము. వైశాఖ బ. 6 మంగళవారం 14-5-63 రోజున సాయంత్రము 4 గంటలకు శ్రీ స్వామివారు రథముపై వేంచేసి రాత్రి 11 గంటల వరకు కృష్ణార రథోత్సవము వైశాఖ బ. 8 గురువారము 16-5-63 కృష్ణార డోలోత్సవము జరుగును.

ఆంధ్రలో ఫిలింతారల ప్రదర్శనలు

జయప్రదంచేయుమని ఫిలిం వాణిజ్యసంఘాల విజ్ఞప్తి

విజయవాడ, మే 6

తెలుగు సినిమా రంగానికి సంబంధించిన ప్రముఖ నటీనటులు జాతీయ రక్షణ నిధికోసం తమ సహాయాన్ని అడిగి చేరుకు ముందుకు రావడమూ, ప్రభుత్వం వారు వారి సహకారాన్ని వినియోగించుకోవడమూ అందరికీ హర్షదాయకమైన విషయాలు. ఆంధ్రదేశంలో ప్రముఖ నగరాలలో మే 16 నుంచి 20 వరకూ జరుపబడే ప్రదర్శనలు విజయవంతం కావడం కోసం ఎవరికి చేతనైనది వారు చెయ్యాలి. దేశ రక్షణ అనే పవిత్ర బాధ్యతలో అందరూ పాలు పంచుకుని సంతృప్తి చెందేందుకు మరొక మంచి అవకాశం యీ ప్రదర్శనల మూలకంగా అభిస్తున్నది. ఈ సందర్భములో చిరివిగా టిక్కెట్లుకొని, ప్రదర్శనలను చూచి ఆనందించి జయప్రదం చెయ్యవలసిందిగా అందరికీ విజ్ఞప్తి చేస్తున్నాం. ప్రభుత్వం వారు యీ సందర్భములో ప్రచురిస్తున్న సావనీర్‌కు వివిధ వ్యాపార సంస్థలవారు ఉదారబుద్ధితో తమ్మామ ప్రకటనలు పంపి సహకరించవలసిందిగా కూడా విజ్ఞప్తి చేస్తున్నాం.

మరో కోర్టుకు కేసు బదిలీకై శ్రీ వైద్యులరమణరావుదరఖాస్తు

హైదరాబాదు, మే 6

తనపై శ్రీ తారాపూర్వాలా గెట్టిన కేసు విచారణను సికింద్రాబాదు ఐదవ నగర మేజస్ట్రేటు కోర్టు నుండి మరో కోర్టుకు మార్చాల్సిందిగా ఆంధ్రా పౌరాల్డు ఎడిటర్ శ్రీ వైద్యుల రమణరావు పెట్టిన దరఖాస్తుపై ఛీఫ్ సిటీ మేజస్ట్రేట్ శ్రీ జి. గురుమూర్తి రావు ఉత్తర్వులను వాయిదా వేశారు.

కమంగా, విస్పష్టంగా, సోదాహరణంగా ఆమె వివరించారు. అనంతరం సాహితీ లోకంలో మొల్ల అధిష్టించిన స్థానాన్ని ఆమె రామాయణంలోని వివిధ ఘట్టాలను శ్రీమతి యశోదా రెడ్డి వివరించారు. మొల్ల కవితావైదుష్యాన్ని నిపుణంగా ఆమె చర్చించారు.

"మొల్ల పతితలను ఆలోచనలకు గురిచేసే రచనలు చేసింది. వినయం, సభ్యతారుచి ఈమెలో ఉంది. అని నీతిగా, అశ్లీలముగా ఈమె రచనలు చేయలేదు. శృంగార దృశ్యాలను సభ్యతతో వర్ణించింది. విరహతాపాన్ని కూడా ఎంతో ఉదాత్తంగా అభివర్ణించింది. మనోభావాలను బాగా చిత్రించింది. ఇంత చిన్న కావ్యాన్ని సర్వలక్షణ సంపన్నంగా రచించింది. వేదంలా ఉంటుంది ఈ రామాయణం. ఇందులో లక్షణం ఉంది. కావ్యం ఎలా ఉండాలో అలా ఉంది అని ఆమె అన్నారు.

తర్వాత శ్రీ పిచ్చయ్యశాస్త్రి మాట్లాడుతూ మొల్ల ఎంత సుబోధకంగా రాసినా, మనం కొంత భాష అలవర్చుకోవాలి. చమత్కారాలు అర్థంకావాలంటే కాస్త మనం ప్రయత్నం చేయాలి. భాష అలవర్చుకోవలసిన పని ఉంది అన్నారు.

ప్రౌఢకావ్యాలు అందరికీ ఆనందం ఇవ్వవనీ, అయితే కవులుకొంచెం శ్రద్ధ దిగి, కొంత శ్రమ తగ్గించుకోవడం మంచిదనీ. "సుమార్తైన" కావ్యాలు రాస్తే అందరూ చదువుకుంటారనీ శ్రీదీపాల వారు అన్నారు.

నేడు కవులు పెద్దస ఖ్యలో బయలుదేరారనీ, అదీ మంచిదేనని సంతోషమేనని అన్నారువారు అయితే జిల్లెడపత్రి వారిలో ఇద్దరు ముగ్గురికన్న యెక్కువమంది నిల్వరని అన్నారు.

వినువ్యవస్థేనగాని గ్రంథాల విలువ తెలియదనీ, సక్రమ మార్గాలలో విమర్శవస్తే యెతో బాగుంటుందనీ, వారు అన్నారు.

అనంతరం గ్రంథాలయ సభ్యులు పలువురు పాటలు పాడారు.

మధ్యప్రదేశ్‌లో ఉపఎన్నికల్లో

మూడు స్థానాలలో రెండు కాంగ్రెసు కైవసం

భోపాల్, మే 6

మధ్యప్రదేశ్ శాసనసభకు కస్తోల్, బలోదాబజార్ (రాయపూర్ జిల్లా), భానుప్రతాప్‌పూర్ (బస్తర్) నియోజకవర్గాల నుండి జరిగిన ఉపఎన్నికల్లో రెండుస్థానాల్ని కాంగ్రెసు గెలుచుకుంది; మరోస్థానం పి.ఎస్.పి. గెలుచుకుంది.

కస్తోల్ నుండి మధ్యప్రదేశ్ మాజీ హోంమంత్రి శ్రీ ద్వారకా ప్రసాద్ మిశ్రా గెలిచారు.

పెద్యుల్లు తెగలకు చెందిన భానుప్రతాపపూర్ నియోజకవర్గం నుండి గత పర్యాయం స్వతంత్ర అభ్యర్థి గెలిచి ఉండగా యీ ఉపఎన్నికలో కాంగ్రెసు అభ్యర్థి శ్రీరామచరణ్ పోటీ గెలిచారు.

బలోదా బజార్ నియోజకవర్గం నుండి మునుపు కాంగ్రెసు అభ్యర్థి గెలిచి ఉండగా యీసారి ఉపఎన్నికలో పి. ఎస్. పి. అభ్యర్థి శ్రీ బ్రిజ్‌లాల్ వర్మ గెలిచారు.

ఉపాధ్యాయవృత్తి

(మొదటిపేజీ తరువాయి)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వోపాధ్యాయ సంఘ కార్యక్రమాలను గ్రేట్ బ్రిటన్‌లోని ఉపాధ్యాయుల జాతీయ సంస్థను పరిచయం చేశారు. విద్యాపరిశోధనపట్ల అచటివిద్యాశాఖ కర్తవ్యత ఆసక్తి గలదని స్పష్టంచేశారు. చైనా దురాక్రమణపట్ల బ్రిటిషుప్రజానీకం భారత దేశాన్ని సంపూర్ణముగా బలపరుస్తుందని శ్రీసుబ్బారావు వెల్లడి చేశారు. ఫ్రాన్స్, జర్మనీ, స్విట్జర్లాండ్ ఇటలీ, ఈజిప్టు, లెబనాన్, కువాయిట్‌లు కూడ పర్యటించిన శ్రీ సుబ్బారావు అచటి విద్యాపథకాలను గురించికూడ ప్రస్తావించారు.

ఇటీవల అమెరికా పర్యటించిన డాక్టర్ వి. రుక్మాంగదరావు అమెరికాలో విద్యావిధానం వికేంద్రీకరింపబడిన దనియు, 17 పండ్లవరకు నిర్బంధవిద్య అమలులో ఉన్నదనియు, ఎలిమెంటరీ దశ 1 నుండి 6 గ్రేడులవరకు. జూనియర్ హైస్కూలుదశ 7 నుండి 9వ గ్రేడ వరకు, సీనియరు హైస్కూలు దశ 10 నుండి 12 గ్రేడువరకున్నవని స్పష్టంచేశారు. అమెరికాలో ఎజ్యుకేషన్ లోకల్ బోర్డులు సర్వస్వతంత్రమయినవనియు, ఆర్థికముగ స్వయంపోషకము సహించినవనియు, ఫెడరల్ ప్రభుత్వము ఆర్థిక సహాయము చేస్తానన్నా యీ ఎజ్యుకేషన్ లోకల్ బోర్డులు విముఖత్వాన్ని ప్రదర్శిస్తున్నవనియు అభిప్రాయం వ్యక్తంచేశారు.

భారతదేశ సెకండరీ విద్యా విధానము పై శ్రీ పి. వి. రామకృష్ణారావు ప్రసంగిస్తూ పేరికు పాఠశాలలన్నిటిని పాతికెక్కిన కులకు ఫీడర్ పాఠశాలలుగా దర్పరచి, ఇంగ్లీషు, గణితము, శాస్త్రబోధనలలో అనుభవము సహించిన ఉపాధ్యాయులు ప్రతిసెకండరీ పాఠశాలలో పని నిపృత్తిలో ఉండాలని సూచించారు. కన్వీనర్ శ్రీరామమూర్తి అభినందనము లర్పించారు.

"చదువుకున్న అమ్మాయిలు" చిత్రపైం కేసు కొట్టివేత

గుంటూరు, మే 6

స్థానిక మెడికల్ రిప్రెజెంటేటివులు "చదువుకున్న అమ్మాయిలు" చిత్రాన్ని గురించి దాని నిర్మాత, డిస్ట్రిబ్యూటర్, ఎగ్జిబిటర్లపై పెట్టినకేసును జిల్లా మున్సిఫ్ శ్రీ బి. గోపాలకృష్ణులు రద్దుచేయవలసిందిగా ఆదేశిస్తూ కొట్టివేశారు.

నేడే చూడండి!

శ్రీ మురుగన్ పిక్చర్స్:

నిరపరాధి

దర్శకత్వం: చిత్రపు నారాయణమూర్తి.

సంగీతం: మూర్తి రెడ్డి.

తా: ఎ. నాగేశ్వరరావు, సరోజిని, ఇ. వి. సరోజ, రాగిణి.

కమల్-హైదరాబాద్ ఆటలు: 3-00, 6-15, 9-30.

మినర్వా-సికింద్రాబాద్ ఆటలు: 6-15, 9-30.

ఆడపిల్ల కన్నెపిల్ల ఒంటరిగా వస్తున్నది!

గురువారం 9-5-63 ఉదయం గం. 11 నుంచి ప్రతిరోజూ 4 ఆటలు: పగలు గం. 11-00, 2-30, 6-00, రాత్రి 9-30 గం॥లకు

సాగర్ (హైదరాబాదు) & ప్యారడైజ్ (ఎయిర్ కండిషన్డ్ థియేటర్) సికింద్రాబాదులలో

మిమ్ము కవ్వించి నవ్విస్తుంది !!

అంజలీదేవి

జంటగా ఎన్. టి. రామారావు;

హంగుగా- కన్నాంబ, గుమ్మడి, గిరిజ, రేలంగి, సూర్యకాంతం, మిక్కిలినేని, సుజాత, చలం, భానుదేవి, రాజనాల, సత్యనారాయణ, మాస్టర్ బాబు, రాజబాబు మొ॥

వాల్టా ప్రొడక్షన్స్:

కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: మానాపురం అప్పారావు.

నిర్మాత: బాపూడి వెంకటేశ్వరరావు.

సంభాషణలు: జూనియర్ చక్రపాణి.

పాటలు: శ్రీశ్రీ, ఆరుద్ర, కొసరాజు, నారాయణరెడ్డి, రాజశ్రీ.

సంగీతం: పెండ్యాల నాగేశ్వరరావు.

కెమెరా: కమల్ ఘోష్.

లక్ష్మీ వరంగల్ — ప్రభాత్ ఖమ్మంమెట్టు

లలోనూ విడుదల

(S. K. P.) — వాణీ రిలీజ్

ఆంధ్రప్రదేశ్ స్టేట్ పీపుల్స్ డిఫెన్స్ కమిటీ: సమర్పించుచున్న

రాష్ట్రంలో మహత్తర సాంస్కృతిక ప్రదర్శనం

తెలుగు ఫిలింతారల ఉత్సవం

విజయవాడ 16-5-1963 (గాంధి మున్సిపల్ హైస్కూల్)

హైద్రాబాద్ 17-5-1963 (ఫతేమైదాన్)

కర్నూల్ 18-5-1963 (కాళిరెడ్డి వెంకటరెడ్డి మహిళా కళాశాల)

5 నాటికలు, నృత్యములు, సంగీతము మరియు వినోద కార్యక్రమాలు కూడా గలవు.

★ యస్. టి. రామారావు, నాగేశ్వరరావు, సావిత్రి, ఎం. లింగమూర్తి, మిక్కిలినేని, కన్నాంబ, లక్ష్మీరాజ్యం, గిరిజ, పేకేటి, కాంతారావు, రాజనాల, సత్యనారాయణ, జమున, రేలంగి, కృష్ణకుమారి, ఎస్. వి. రంగారావు, జగ్గయ్య, గుమ్మడి, పద్మనాభం, రమణారెడ్డి, జానకి, సూర్యకాంతం, రాజసులోచన.

ఘంటసాల మరియు రఘురామయ్య పాటలు:

జాతీయ రక్షణ నిధికి పురోగమించండి:

ముందుగా మీ టిక్కెట్లు బుక్ చేసుకోండి.

హైద్రాబాద్‌లోని ప్రదర్శనకు ప్రవేశ రుసుము:

రు. 100/- 25/- 10/- 5/- 3/-

టికెట్లు లభించు ప్రదేశములు:- (1) రాష్ట్ర సమాచార కేంద్రం, ముకరంజాహిరోడ్, (2) ఉత్సవ కార్యాలయం, ఫతేమైదాన్.

1—5—1963 తరువాత పోస్టాఫీసునుండి టికెట్ విలువగంటె 10 రెట్లు విలువగల జాతీయ రక్షణ సర్టిఫికెట్లు కొన్నవారు ఉత్సవమునకు సంబంధించిన టికెట్లు ఉచితముగా పొందవచ్చును.

హైద్రాబాద్ ఫతేమైదాన్‌లోని, ఉత్సవ కార్యాలయపు టెలిఫోన్ నెం: 35468.

ఫతేమైదాన్‌వద్ద పోస్టల్ అధికార్లు ప్రత్యేక కౌంటర్ తెరిచియున్నారు. అక్కడ జాతీయ రక్షణనిధి సర్టిఫికెట్లు కొనవచ్చును.

(డి. ఐ. పి. ఆర్. ఆం. ప్ర.)

Feited Printed and Published by N. Narotham Reddy M. A. for the Golkonda Publication Ltd at Golkonda Printing press Hyderabad (A. P)